


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 18-10-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 46 సంచిక : 31 పేజీలు : 09 వెల : 1 రూపాయి

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

- ప్రతి అడుగులోనూ రైతులకు మంచి చేస్తున్నాం
- మూడున్నరేళ్లలో రైతు భరోసా కింద రూ. 25,971 కోట్ల మేర లబ్ధి
- రెండవ విడత రైతు భరోసా లబ్ధి జమ. జిల్లా వ్యాప్తంగా 26,944 మంది రైతు కుటుంబాలకు
- రూ.5.83 కోట్లు నేరుగా రైతుల ఖాతాలలోకి జమ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




నంద్యాల జిల్లా, (విజయభాను న్యూస్) : రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని.. ఆళ్లగడ్డ నుంచి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం రెండో విడత సాయం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి అడుగులోనూ రైతులకు మంచి చేస్తున్నామని, ప్రతి అంశంలో అండగా ఉంటున్నామన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు తోడుగా ఉంటున్నాం. క్రమం తప్పకుండా ప్రతి




పథకాన్ని అమలు చేస్తున్నాం. క్యాలెండర్ ప్రకారం ప్రతి కుటుంటానికి అండగా ఉంటున్నాం. రాష్ట్రంలో 68 శాతం మంది రైతులకు 1.25 ఎకరాల లోపు భూమి ఉంది. 82 శాతం మంది రైతులకు 2.5 ఎకరాల లోపు భూమి ఉంది. రూ.13,500 సాయం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేసి అండగా ఉంటున్నాం. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు" అని సీఎం జగన్ అన్నారు. ఇప్పటికే మేలో రూ.7,500 ఇచ్చాం. ఇప్పుడు రూ. 4వేలు ఇస్తున్నాం. మూడున్నరేళ్లలో రైతు భరోసా కింద రూ. 25,971 కోట్ల మేర లబ్ధి కలిగింది. మొత్తం 50 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ చేశాం. ఒక్కో కుటుంబానికి ఇప్పటివరకు రూ.51 వేలు అందించాం. పట్టాలు ఉన్న రైతులకే కాకుండా తరువాయి 2లో..

## పీఎం కిసాన్.. 12వ విడత సాయం విడుదల



దిల్లీ: దేశంలో అన్నదాతలకు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం-కిసాన్ పథకం కింద 12వ విడత నగదును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు. దేశవ్యాప్తంగా 11కోట్ల మంది లబ్ధిదారులకు గాను రూ.16వేల కోట్లను అందించనున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ పథకం కింద మొత్తం రూ.2.16లక్షల కోట్ల సహాయం అందించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దిల్లీలోని పుసా క్యాంపస్‌లో 'పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్ 2022' పేరుతో రెండు రోజులపాటు జరుగుతోన్న కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'పీఎం కిసాన్' 12వ విడత ఆర్థిక సహాయాన్ని విడుదల చేయడంతోపాటు 'వన్ నేషన్ వన్ ఫర్టిలైజర్' పథకాన్నీ ఆరంభించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 600 పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాల ను ప్రధాని మోదీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ.. 'వన్ నేషన్, వన్ ఫర్టిలైజర్'లో భాగంగా 'భారత్' అనే బ్రాండు పేరుతో దేశవ్యాప్తంగా ఒకేరకమైన యూరియా అందుబాటులో ఉంటుంది. దీనిద్వారా చౌక ధరలో తరువాయి 2లో..

## విశాఖకు వచ్చిన నిధులు, వాటితో చేపట్టిన కార్యక్రమాలు, ప్రగతి, నీతి అయోగ్ నిర్ధేశించిన అభివృద్ధి సూచనలపై సమీక్ష



వార్త 4లో...

## మేం ఎవరినీ నొప్పించం... మా జోలికొస్తే ఊరుకోం

### మంత్రి రాజ్‌నాథ్ సింగ్



దిల్లీ: భారత్ ఏ దేశాన్నీ ఇబ్బందిపెట్టదని, అలాగని చెడు చేయాలని ప్రయత్నిస్తే మాత్రం ఎవరికైనా గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉంటుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. భారత్‌తో చైనా సరిహద్దు ప్రాంతం తూర్పు లద్దాఖ్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్జీవో సంస్థ మారుతి తరువాయి 2లో..

## రాజకీయాల్లో క్రిమినల్స్ ఉండొద్దనేదే నా ఆశయం..

### వైకాపా కోరుకుంటున్న హింసను మేం ఇవ్వలేం - రాష్ట్రం బాగుపడాలంటే వైకాపా నుంచి విముక్తి పొందాలి... జనసేన అధినేత పవన్ కల్యాణ్



మంగళగిరి, (విజయభాను న్యూస్) : : తన విమర్శలు ఎప్పుడైనా విధానపరంగానే ఉంటాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖ గర్జన ప్రకటించిన తర్వాతే జనవాణి ప్రకటించామని అనడం సరికాదని.. వైకాపా కార్యక్రమానికి ఇబ్బంది కలిగించడం జనసేన ఉద్దేశం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ సోమవారం మీడియాతో తరువాయి 2లో..

## భారత సైన్యానికి ట్యాంకుల సరఫరాకు సిద్ధం



దిల్లీ : భారత సైన్యానికి తేలికపాటి యుద్ధ ట్యాంకులు సరఫరా చేసేందుకు రష్యాకు చెందిన రోసోబోర్న్ఎక్స్‌పోర్ట్ సంసిద్ధత వ్యక్తం చేసింది. భారత్ సైన్యం విడుదల చేయనున్న టెండర్ కోసం స్ప్రుట్-ఎస్‌డీఎంఐ1 లైట్ యాంఫీబియస్ ట్యాంక్‌ను సిద్ధం చేయనుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన సాంకేతిక వివరాలను అందజేసినట్లు రోసోబోర్న్ ఎక్స్‌పోర్ట్స్ తరువాయి 2లో..

## ప్రతి రైతు ఈ-కేవైసీ తప్పక నమోదు చేసుకోవాలి

### వైయస్సార్ రైతు భరోసా - పి.ఎమ్.కిసాన్ పథకం కింద రైతులకు వరుసగా నాలుగో ఏడాది 2022-23 సం.లో రెండవ విడత రైతు భరోసా లబ్ధి జమ. జిల్లా వ్యాప్తంగా 26,944 మంది రైతు కుటుంబాలకు రూ.5.83 కోట్లు నేరుగా రైతుల ఖాతాలలోకి జమ చేసిన ప్రభుత్వం : జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వైయస్సార్ రైతు భరోసా - పి.ఎమ్.కిసాన్ పథకం కింద రైతులకు వరుసగా నాలుగో ఏడాది 2022-23 సం.లో రెండవ విడత రైతు భరోసా లబ్ధిని ప్రభుత్వం జమ చేసిందని, ఇందులో భాగంగా జిల్లాలో 26,944 మంది రైతు కుటుంబాలకు రూ.5.83 కోట్లు నేరుగా రైతుల ఖాతాలలోకి జమ అయిందని కలెక్టర్ ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. సోమవారం ఉదయం పెందుర్తి మండలం, జిల్లా మహిళ సమైక్య ప్రాంగణం లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె.సుభద్ర తో కలిసి రైతులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. నంద్యాల జిల్లా , ఆళ్లగడ్డ లో వైయస్సార్ రైతు భరోసా - పి.ఎమ్.కిసాన్ పథకం కింద నాలుగో ఏడాది రెండవ విడత సాయాన్ని బటన్ నొక్కి ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తిలకించారు. అనంతరం జిల్లా కలెక్టరు ఏ. మల్లికార్జున మాట్లాడుతూ రైతు భరోసా పథకం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇప్పటివరకు 11 విడతల్లో తరువాయి 2లో..



### సమాచారాన్ని తెలుగు, ఇంగ్లీషు భాషల్లో కాపీలను కలక్టరేట్ లో సత్వరమే అందజేయాలి

### జిల్లా జాయింట్ కలక్టర్ కె.ఎస్.విశ్వనాథన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సమాచార హక్కు చట్టం, సెక్షన్ 4(1)(బి) లో పొందు పరచిన 17 అంశాలపై సమాచారాన్ని తెలుగు, ఇంగ్లీషు భాషల్లో కాపీలను కలక్టరేట్ లో సత్వరమే అందజేయాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్ సమావేశ మందిరములో జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా అధికారులకు పలు విషయాలపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ 4(1)(బి) సమాచారాన్ని అన్ని శాఖలు తప్పని సరిగా అందజేయాలన్నారు. మంగళవారం ఉదయం పట్టబద్రుల నియోజక వర్గంకు చెందిన అందరు వోటరు జాబితా నమోదు అధికారులు, సహాయ వోటరు జాబితా నమోదు అధికారులతో కలక్టరేట్ లో సమావేశం జరుగుతుందని, దీనికి తప్పని సరిగా హాజరు కావాలని ఆయన సూచించారు.

స్పందన కార్యక్రమం: ఈ రోజు కలక్టరేట్ సమావేశమందిరములో జిల్లా జాయింట్ కలక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, జిల్లా కోపరేటవ్ అధికారి, మిల్టన్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 225 విజ్ఞప్తులు అందాయి.

## ఇంటర్ విద్యార్థి మృతి



మధురవాడ (విజయభాను న్యూస్) : విలువలతో కూడిన విద్యను అందిస్తారని లక్షలాది రూపాయలు వెచ్చించి ఓ ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో చేర్పించిన తల్లితండ్రులకు విషాదం మిగిలింది ఘటన మధురవాడ ప్రాంతంలో చోటుచేసుకుంది. జీవీఎంసీ జోన్ 2 పరిధి 7 వ వార్డు చంద్రం పాలెం దుర్గ నగర్ లో ఓ ప్రయివేటు కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కొట్యాడ సాయి (16) ఉపాద్యాయుడు మందలించాడని మనస్తాపంతో మృతిచెందాడు. ఈ విషయమై కళాశాల పరిశీలనకు వచ్చిన రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ వినోద్ బాబు మాట్లాడుతూ ఆనందపురం కల్లివానిపాలెం లో నివాసం ఉంటూ మధురవాడ లో ఇంటర్ చదువుతున్న సాయి అనే విద్యార్థి మృతి చెందినట్లు తమకు సమాచారం అందడంతో పరిశీలనకు వచ్చామని అన్నారు. విద్యార్థి మృతిపై పూర్తి సమాచారం తెలుసుకుని కళాశాల యాజమాన్యం పై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## స్పందనకు 8 వినతులు

మధురవాడ (విజయభాను న్యూస్) బీ జీవీఎంసీ జోన్ 2 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 8 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రణాళిక విభాగానికి మూడు, ఇంజినీరింగ్ వర్క్స్ విభాగానికి మూడు, ఎలక్ట్రికల్ విభాగానికి ఒకటి, అలాగే ఏ పి డి విభాగానికి ఒకటి వినతులు వచ్చాయి. స్పందన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలనీ జోన్ 2 జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్పందనకు జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తో కలిపి ఇతర విభాగాలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు.

## వైవీ సుబ్బారెడ్డికి సెయింట్ లూక్స్ గ్రూప్ ఘన సత్కారం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల ఇన్చార్జి, మాజీ పార్లమెంటు సభ్యులు, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని సెయింట్ లూక్స్ గ్రూప్ చైర్మన్ ప్రీతం లూక్, డైరెక్టర్లు పీటర్ సన్ లూక్, రతన్ లూక్ ప్రభుత్వ అతిధి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి వైవీ సుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించారు. అదే సమయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐటి, పరిశ్రమలు వాణిజ్య పన్నుల శాఖామంత్రి గుడివాడ అమర్నాధ్, ఆరోగ్య శాఖా మంత్రి విడుదల రజని, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సెయింట్ లూక్స్ గ్రూప్ చైర్మన్ ప్రీతం లూక్ మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని, పరిపాలనా సౌలభ్యం కోసం, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం రాజధాని వికేంద్రీకరణలో భాగంగా విశాఖను పరిపాలనా రాజధాని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి తీసుకుని ఈ బృహత్తర నిర్ణయానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 600 పి ఎం కె ఎస్ కె వర్చువల్ ప్రారంభోత్సవం ప్రధాని నరేంద్ర మోడీ..




అల్లూరిజిల్లా. విజయభాను.పాడేరు : ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వర్చువల్‌గా దేశవ్యాప్తంగా 600 ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను (పి ఎం కె ఎస్ కె ) లను లాంఛనంగా ప్రారంభించారు.ఈ (పి ఎం కె ఎస్ కె ) లు కేవలం ఎరువులను విక్రయించడమే కాకుండా రైతులకు పంట సలహాలు, భూసారలు,విత్తన పరీక్ష సౌకర్యాలు, విత్తనాలు, పురుగుమందులను రిటైల్ చేయడం,వ్యవసాయ పరికరాలు యంత్రాల అనుకూల నియామకాల రూపంలో రైతులకు వన్-స్టాప్ పరిష్కారాలను అందిస్తాయి.దీని ప్రకారం, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు గ్రామంలో (పి ఎం కె ఎస్ కె ) ప్రారంభోత్సవాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ.ఎస్ బి ఎస్ నంద్, మండల వ్యవసాయ అధికారి సూర్యకుమారి నిర్వహించారు.కంపెనీ సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త సూర్య నారాయణ, మార్కెటింగ్ అధికారి హరి కృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్త రాము నాయుడు (పి ఎం కె ఎస్ కె ) ల రైతులకు వివరించారు. ఈ పాయింట్ రైతులకు పరిష్కారంగా పనిచేస్తాయని రైతులు, ఈ (పి ఎం కె ఎస్ కె ) లలో, కోరమాండల్ బృందం మద్దతుతో, భూసార పరీక్ష, సరైన ఎరువుల వాడకం, సరైన మోతాదుల సదుపాయాన్ని సరైన సమయంలో పొందవచ్చన్ని అన్నారు.మంచి నాణ్యమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, మంచి వ్యవసాయ రసాయనాలను ఎక్కడ కొనుగోలు చేయాలో కోరమాండల్ బృందం రైతులకు సలహా ఇస్తుందని, మంచి వ్యవసాయ రకాల పరికరాల సహాయంతో వినూత్న వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తుందని తెలిపారు.రైతులకు సహాయపడే ప్రభుత్వ పథకాల గురించి కూడా రైతులకు సమాచారం అందుతుందని అన్నారు . (పి ఎం కె ఎస్ కె ) లు రిటైలర్లు, రైతుల సామర్థ్య పెంపు, శిక్షణ కార్యక్రమాల కోసం కేవీక్ లు, ఏ ఆర్ ఎస్ ల నుండి వ్యవసాయ శాస్త్రవేత్తలను ఆహ్వానిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక డీలర్ లక్ష్మీ మోదమాంబ ఏజెన్సీస్ - సిహెచ్ వివి మోహన్ బాబు, రైతులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్.. 12వ విడత సాయం విడుదల

రైతులకు ఎరువులు లభ్యమవుతాయి. రైతులకు ఉపయోగకరంగా ఉండేందుకు నానో యూరియాను తీసుకువచ్చాం. ఉత్పాదకతను పెంచేందుకు రైతులకు 22కోట్ల భూసార కార్డులతోపాటు 1700 రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాం' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్, రసాయనాలు ఎరువుల మంత్రిత్వశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయలు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 13,500 మంది అన్నదాతలు, 1500 వ్యవసాయ స్టార్టప్‌ల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింది దేశంలో అర్హులైన రైతులకు ప్రతి ఏడాది రూ.6వేల ఆర్థిక సహాయం అందిస్తోన్న సంగతి తెలిసిందే. వీటిని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రెండువేల చొప్పున ఏడాదికి మూడు విడతల్లో అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఈ ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతుంది.

మొదటి పేజీ తరువాయి

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

కౌలు రైతులకు, దేవాదాయ భూములు సాగుచేసుకుంటున్న రైతులకు సాయం అందించాం. మూడున్నరేళ్లలో కేవలం రైతన్నల కోసం రూ.1.33 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఒక మండలాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించాల్సిన అవసరం రాలేదు. చంద్రబాబు హయాంలో ఏటా కరువే. బాబు, కరువు రెండూ కవల పిల్లల అన్నట్లు పాలన సాగింది" అని సీఎం జగన్ పేర్కొన్నారు. "అక్టోబర్ 12 వరకు సాధారణం కంటే 4 శాతం అధిక వర్షపాతం నమోదైంది. దేవుడి దయతో రాష్ట్రంలో మంచి వర్షాలు కురుస్తున్నాయి. గతంలో సగటున 1.54 లక్షల టన్నుల ఉత్పత్తి అయితే.. ఇప్పుడు ఆహార ధాన్యాల ఉత్పత్తి సగటున 167. 24 లక్షల టన్నులకు చేరింది. భూగర్భ జలాలు రికార్డు స్థాయిలో పెరిగాయి. రుణాలు మాఫీ చేస్తామని చంద్రబాబు మోసం చేశారు. ఈ ప్రభుత్వంలో రైతులు కోలుకుని మళ్లీ రుణాలు తీసుకుంటున్నారు" అని సీఎం అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగితే గతంలో పట్టించుకోలేదని, గత ప్రభుత్వంలో ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఎగ్గొట్టారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఆళ్లగడ్డ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, 20.85 లక్షల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ. 1800 కోట్లు చెల్లించాం. ఏ ఏడాది నష్టాన్ని ఆ ఏడాదే క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.

"మూడున్నరేళ్లలో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మంచి పనులు ఎల్లోమీడియాలో రావని సీఎం జగన్ అన్నారు. ఎల్లో మీడియాకు గర్వం పెరిగిపోయింది. ఒక వ్యక్తికి అధికారం రావాలని కుతంత్రాలు పన్నుతున్నాయి. అప్పటికీ , ఇప్పటికీ తేడా ఉందో లేదో మీరే చెప్పండి. చంద్రబాబు, దత్తపుత్రుడు ఏం చేస్తున్నారో గమనించండి. అప్పట్లో కేవలం నలుగురికే లబ్ధి జరిగేది. గతంలో డీపీటి పథకం.. దోచుకో, పంచుకో, తినుకో అమలయ్యేది. ఇప్పుడు డీబీటీ.. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ అమలవుతోందని" సీఎం జగన్ అన్నారు.

"గజ దొంగల ముఠా మంచి చెప్పదు. కుట్రలే చేస్తుంది. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీలు, మీడియా కూలిపోవాలి. మంచి నిలబడాలని, అన్ని ప్రాంతాలకు మేలు జరగాలని కోరుకుంటున్నా" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

## ప్రతి రైతు ఈ-కేవైసీ తప్పక నమోదు చేసుకోవాలి

మొత్తం రూ.51 వేల రూపాయలు రైతులు ఖాతాలలో జమ అయ్యాయని అన్నారు. ఒకవేళ ఎవరికైనా రైతు భరోసా జమకానట్లయితే స్థానిక సచివాలయంలో తిరిగి నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు ఈ-కేవైసీ తప్పక నమోదు చేసుకోవాలని తెలిపారు. జడ్పిటిసి చైర్పర్సన్ జె.సుభద్ర మాట్లాడుతూ వైయస్సార్ రైతు భరోసా పథకం ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకుంటూ, రైతు భరోసా కేంద్రాల ద్వారా మంచి ఎరువులు అందిస్తూ ముఖ్యమంత్రి రైతులకు ఎంతో వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. ప్రతి పథకాన్ని సకాలంలో అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ గతంలో విత్తనాలు కావాలంటే చాలా సమస్యలు ఎదురయ్యేవని, నేడు రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా ఇంటికే అందుతున్నాయని అన్నారు. అదేవిధంగా పండించిన పంట తమ గ్రామంలోనే కొనుగోలు జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ మన రైతుల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ ప్రజా ప్రతినిధులతో కలిసి 26,944 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2,000-00 చొప్పున రూ.5,83,34,000 మెగా చెక్కును రైతులకు అందించారు. ఈ ప్రాంగణ ఆవరణలో వ్యవసాయ, ఉద్యానశాఖ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో పలు స్టాల్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి మాణిక్యాంబిక, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఎమ్మార్వో ఆనంద్ కుమార్, ఎంపీపీ , సర్పంచులు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులు, పలువురు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మేం ఎవరినీ నొప్పించం... మా జోలికొస్తే ఊరుకోం

వీర్‌జవాన్ ట్రస్టు నిర్వహించిన 'షహీదాన్ కో సలాం' కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. భారత్ శాంతిని కోరుకునే దేశమని చెప్పిన రాజ్‌నాథ్..ఎవరైనా దుర్బుద్ధితో ప్రవర్తిస్తే మాత్రం సహించేదిలేదని, కచ్చితంగా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆయుధ తయారీ రంగంలో మేకిన్ ఇండియాను అభివృద్ధి చేయడం ద్వారా సాయుధ బలగాలను సర్వసన్నద్ధం చేయడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని అని ఆయన అన్నారు. దేశ నిర్మాణంలో పౌరులు కూడా భాగస్వాములు కావాలని రాజ్‌నాథ్ పిలుపునిచ్చారు.

కుల, మత, భాష, ప్రాంతీయ తలకు అతీతంగా దేశం కోసం నిస్వార్థంగా పని చేస్తున్న సైనికుల సేవలు మరువలేనివని చెప్పారు. అలాగే దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చే క్రమంలో ఎంతోమంది తమ జీవితాలను తృణప్రాయంగా త్యాగం చేశారని గుర్తు చేసుకున్నారు. స్వతంత్ర సమరయోధులు, మాతృదేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్న సైనికుల దేశభక్తిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బలమైన, సుసంపన్నమైన భారత్‌ను నిర్మించడం ద్వారా వారి ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి పౌరుడి కర్తవ్యమని రాజ్‌నాథ్ పునరుద్ఘాటించారు.

దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారికుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత కూడా పౌరులపై ఉందని రాజ్‌నాథ్ అన్నా రు. తాను హోం మంత్రిగా ఉన్నప్పుడు 'భారత్ కే వీర్' పేరుతో విరాళాలు సేకరించి కేంద్రసాయుధ బలగాల అభ్యున్నతికి కృషి చేశానని గుర్తు చేశారు. అలాగే ఇటీవల రక్షణశాఖ ఆధ్వర్యంలో వెబ్‌సైట్ ప్రారంభించి దానిద్వారా దేశపౌరుల నుంచి విరాళాలు సేకరిస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన 'భారత్‌లో తయారీ' విధానంతో రూపుదిద్దుకుంటున్న యుద్ధ నౌకలు, ఇతర రక్షణ పరికరాలు త్వరలోనే రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను నిరూపించుకుంటాయని రాజ్‌నాథ్ ధీమావ్యక్తం చేశారు.

## భారత సైన్యానికి ట్యాంకుల సరఫరాకు సిద్ధం

పేర్కొంది. "భారత్ కోరక మేరకు మేము ఇప్పటికే సాంకేతిక ప్రతిపాదనలను అందజేశాము. మేము సంప్రదింపులు జరపడంతోపాటు.. భారత్‌కు ట్యాంకును చూపేందుకు సిద్ధంగా ఉన్నాం. దీంతోపాటు సాంకేతికత బదలాయింపునకు కూడా సిద్ధమే. భారత్‌లోనే తయారీ కేంద్రం కూడా ఏర్పాటు చేస్తాం" అని ఆ సంస్థకు చెందిన ఓ అధికారి పేర్కొన్నారు. అక్టోబర్ 18 నుంచి గాంధీ నగర్‌లో డిఫెన్స్ ఎక్స్‌పో ప్రారంభం కానున్న సమయంలో ఈ ప్రకటన రావడం గమనార్హం. టీ-72, టీ-90 ట్యాంక్‌ల కోసం తయారయ్యే అన్ని రకాల ఆయుధాలను ఈ తేలికపాటి ట్యాంక్ నుంచి కూడా ఉపయోగించవచ్చని రష్యా అధికారులు వెల్లడించారు.

చైనా సైన్యం లద్దాఖ్ వద్ద మోహరింపులు పెంచడంతో 2021 ఏప్రిల్‌లో 25 టన్నుల కంటే తక్కువ బరువుండే 350 తేలికపాటి యుద్ధట్యాంకులను దశలవారీగా కొనుగోలు చేయడానికి రిక్వెస్ట్ ఫర్ ఇన్ఫర్మేషన్ (ఆర్‌ఎఫ్‌ఐ) జారీ చేసింది. తాజాగా ఆ ప్రాజెక్టుకు ఇప్పటికే కీలక అనుమతులు లభించాయి. డిఫెన్స్ అక్విజేషన్ కౌన్సిల్ నుంచి కూడా త్వరలోనే అనుమతులు లభించే అవకాశం ఉంది

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ బోకం సూర్యకుమారి



సబ్బవరం(విజయభాను న్యూస్) : మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సోమవారం ఉదయం మండల విద్యా శాఖాధికారి మరియు కోర్సు డైరెక్టర్ యస్. అప్పలరాజు అధ్యక్షతన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు 4 రోజుల టీచింగ్ ఎట్ ద రైట్ లెవెల్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్క్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు బోకం సూర్యకుమారి, రాము నాయుడు, విశిష్ట అతిథిగా మండల పరిషత్ అభివృద్ది అధికారి బి.రమేష్ నాయుడు పాల్గొన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు బో కం సూర్యకుమారి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లడుతూ ప్రాథమిక పాఠశలల్లో భోదిసున్న ఉపాధ్యాయులు విద్యార్ధులకు గుణాత్మమైన విద్య అందించాలని, శిక్షణ లో నేర్చుకున్న తెలుగు, గణీతానికి సంబ్మదించిన ప్రక్రియలను విద్యార్థుల స్థాయి ననుసరించి బోధించాలి ఉపాధ్యాయులను కోరారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులపై గురుతరమైన బాధ్యత ఉందని, విద్యాపరంగా జిల్లాస్థాయిలో మండలానికి మంచి గుర్తింపు తేవాలవి, శిక్షణ లో నేర్చుకున్న అంశాలను పాటశాల స్థాయిలో అమలు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో బోకం రామునాయుడు, శిక్షణా కార్యక్రమ పరిచీలకులు సోమయాజులు,నోడల్ ప్రధానోపాధ్యాయులు పి. జ్యోతి రిసోర్స్ పర్సన్స్ హరికృష్ణ, కరీముల్లా, నాగమణి, సురేంద్ర సి.అర్.పి పాల్గొన్నారు.

# 74వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక (విజయభాను న్యూస్): రూ 35 లక్షల వ్యయంతో 74వ వార్డులో అభివృద్ధి పనులు సరివేగంగా జరుగు తున్నాయని ఆ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి అన్నారు. వార్డు అభివృద్ధి పనులలో భాగంగా వార్డు పరిధి దయాల్ నగర్ లోవలో 10 లక్షలు, నెహ్రూ నగర్ ప్రాంతంలో 15లక్షలు, దయాల్ నగర్ భారత్ గ్యాస్ గుడౌన్ ప్రాంతంలో 10లక్షల రూపాయలతో కాలువలు, డ్రైనేజ్ లు ఏర్పాటుకు వంశీరెడ్డి చేతులమీదుగా సోమవారం శంకుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ రెడ్డి మాట్లాడుతూ వార్డులో ప్రజలకు ఇచ్చిన మాటప్రకారం వార్డుని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లుతున్నామని తెలిపారు. వార్డులో ఇంకా అపరిష్కరంగా ఉన్న పనులను కూడా యుద్ధ ప్రతిపధకలో పూర్తి చేసి వార్డును సంపూర్ణ అభివృద్ధి చేసి నియోజకవర్గంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతానని డానికి వార్డు ప్రజల సహకారం కూడా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, శానిటేషన్ సీతారామయ్య, సచివాలయ ఎడ్మిన్ సిరజ్, నెహ్రూ నగర్ గ్రామ అధ్యక్షులు ప్రసాద్, సత్యారావు, కేబుల్ శ్రీను, బి లోకేష్, పైడికొండ, సత్యనారాయణ, దొడ్డి నాయుడు, పవన్ కుమార్, సీతారాం, మనోజ్, మహేశ్వరీ, శైలజ, పార్వతి, స్వరూప, భవాని, 74 వ వార్డు గ్రామ కమిటీ, ఆలయాకమిటి, సచివాలయ, వాలెంట్రీ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు బియ్యం పంపిణీ



ఆనందపురం (విజయభాను న్యూస్) : ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆనందపురం మండలం వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్, టిడిపి యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. అనాధ పిల్లలకు ఆహారం పంపిణీ చేశారు. అలాగే మధుర వాడ వద్ద అమ్మఒడి పేరు తో నిర్వహిస్తున్న అనాధ పిల్లల ఆశ్ర మానికి 100 కిలోల బియ్యం ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం మహా పవిత్ర మైంది అన్నారు. అందులోనూ అనాధ పిల్లలకు అంద జేయడం ఎంతో సంతృప్తి కలిగిందన్నారు. ఆకలి తీర్చి మానవ మనుగడలో కీలక పాత్ర వహిం చిన అన్నం పర బ్రహ్మ స్వరూపమని అభి వర్ణించారు. చాలామంది అన్నం ను వృధాగా పారబోయడం చేస్తుంటారని అది సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో కోరాడ నవీన్ జ్ఞానేశ్వరి తో పాటు ఆశ్రమం నిర్వాహకురాలు వి.విశాలాక్షి ,శ్రీనాథ్ ప్రేమ్ కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాజధానులతోనే రాష్ట్ర అభివృద్ధి

**- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న ఆలోచనతోనే వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండ లం లోని సీతంపేట గ్రామంలో ఒక రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు నినాదంతో ప్రదర్శన కార్యక్రమం జరిగింది. డిప్యూటీ సీఎం బూడి పాల్గొన్న...

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పిటిసి కర్రీ సత్యం, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు బూరె బాబు రావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె.వి.రమణ, మండల నాయకులు కొరుప్రోలు శ్రీను, కాటపల్లి అప్పారావు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ శ్రీ శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం సోమవారం ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ పర్యవేక్షకులు పిల్ల శ్రీనివాసరావు సాధన స్వాగతం పలికి స్వామి వారి దర్శనం, కప్ప స్తంభం ఆలింగనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము చేయించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# జివిఎంసిలో "స్పందన"కు 75 వినతులు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబుతో కలసి ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించారు. "స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 75 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 2, రెండవ జోనుకు 8, మూడవ జోనుకు 11, నాలుగవ జోనుకు 9, అయిదవ జోనుకు 11, ఆరవ జోనుకు 18, ఎనిమిదవ జోనుకు 9, మెయిన్ ఆఫీసునకు 8, మొత్తము 75 ఫిర్యాదులు వచ్చాయి.

వీటిలో పరిపాలనా, అక్కౌంట్స్ %ఝఎజూ%బీ హార్టికల్చర్ విభాగానికి 7, రెవెన్యూ కు 7, ప్రజారోగ్యానికి 7, టౌన్

ప్లానింగ్ కు 28, ఇంజినీరింగ్ కు 13, యుసిడికి 13 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ

ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్, కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ వి రమణి, వి. సన్యాసి రావు, వై. శ్రీనివాస రావు, ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, సిసిపి సురేష్, జెడి(అమృత్) విజయ భారతి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, డిఇఓ శ్రీనివాస్, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, ఎఫ్.ఎ ఎ.ఓ మల్లికాంబ, డిపిఓలు ఫణిరాం, విజయ లక్ష్మి, చంద్రిక, పర్యవేక్షక ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 5వ జోన్లో బహిరంగ వేలం

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 5వ జోన్, జ్ఞానపురంకు సంబంధించిన కాన్వెంట్ జంక్షన్ ఐఒసిఎల్ పెట్రోల్ బంక్, జ్ఞానపురం హోల్ సేల్ కూరగాయల మార్కెట్ చుట్టు ప్రక్కల వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు చేయుట కొరకు బహిరంగ వేలం తేదీ.02-11-2022న ఉదయం 11.00గంటలకు జ్ఞానపురం జోనల్ కార్యాలయంలో నిర్వహించబడునని జోనల్ కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున ఆసక్తి గల వారు ఈ వేలంలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. ఇతర వివరాలకొరకు జోన్-5 కార్యాలయపు పనివేళలో పర్యవేక్షక అధికారిని ఉదయం 10.30 గంటల నుండి

# పూర్వ విద్యార్థుల జ్ఞానం నేటి తరానికి అందించాలి

**ఏయూను సందర్శించిన పూర్వవిద్యార్థులు**



ఆంధ్రవిశ్వవిద్యాలయం, (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యశించి విదేశాలలో అత్యున్నత పదవుల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు తమ జ్ఞానాన్ని నేటి తరానికి అందించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏయూ బయోకెమిస్ట్రీ విభాగం పూర్వవిద్యార్థిని అమెరికాలోని ఎఫ్‌బిఏ, డివిజన్ ఆఫ్ సైంటిఫిక్ అడ్వయిజరీ, కన్సల్టెన్సీ, సిబిఈఆర్ డైరెక్టర్ డాక్టర్ ప్రభ ఎల్ ఆత్రేయ, డాక్టర్ సి.డి ఆత్రేయ, ముంబాయిలోని ఎల్ఎల్పి ఎన్ఏటిఈ పెట్రోలియం అండ్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఎలిజబెత్ నెతానియల్ సందర్శించారు.

ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో వీరు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రవిశ్వ విద్యాలయంతో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వీసీ స్వయంగా వివరించారు.

స్టూడెంట్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం దిశగా ఆలోచన చేయాలని వీసీ సూచించారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ విభాగాధిపతి ఆచార్య పి. సుభాషిణి దేవి, ఆచార్య టి.రాఘవ రావు, ఆచార్య పి.రాధిక, డాక్టర్ పి.అపరంజి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏయూ తరపున ప్రభ ఎల్ ఆత్రేయ దంపతులను సత్కరించారు.

# బాలామృతం పై అవగాహన



మధురవాడ (విజయభాను న్యూస్) : బాల అమృతంలో ఎన్నో పోషక విలువలున్నాయని సీ.డీ.పీ.ఓ డి నీలవేణి తెలిపారు. అందులో భాగంగా సోమవారం జీవీఎంసీ జోన్ 2 పరిధి 6 వ వార్డు బక్కన్నపాలెం అంగనవాడి కేంద్రంలో బాలామృతంపై బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీలవేణి మాట్లాడుతూ బాలామృతం ద్వారా ఎన్నో పోషక విలువలు పిల్లలకు అందించవచ్చని అన్నారు. బాల అమృతంలో తయారు చేసిన ఇడ్లీ, దోస, పొంగడాలు, గవ్వలు తదితర వాటిని ప్రదర్శించి వాటి తాలూకా విశిష్టతను ఆమె తెలిపారు. అనంతరం గర్భిణీలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లుతో పాటు శ్రీమంతాలు మరియు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సి సరితా, పి. గోవిందు కుమారి, ఎస్ వి శ్రీదేవి, ఏ లక్ష్మి, కె ఇందిరమ్మ, బి హేమలత, సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### సాధ్యమేనా...?

దేశంలో ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ సేవలను అందించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రకటించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఆరో ఎడిషన్‌లో కొన్ని కార్పొరేట్ సంస్థలు అందించే 5జి సేవలను ప్రారంభిస్తూ ఆయన చేసిన ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. 5జి సేవలతో దేశంలో టెలికాం విప్లవం రానుందని కూడా ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ సేవల మూలంగా ఇంటర్నెట్ వేగం పెరుగుతుంది. డౌన్‌లోడ్, అప్‌లోడ్ సమయం ఎంతో తగ్గిపోతుంది. అనేక కొత్త సాంకేతికతలను తేలికగా సాధించవచ్చు. అయితే, టెలికాం రంగంలో అత్యంత కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్‌ఎన్‌ఎల్‌ను విస్మరించి ఆ లక్ష్యాలను అందుకోవడం సాధ్యమేనా అన్నది అత్యంత కీలకమైన ప్రశ్న! దేశంలో 4జి సాంకేతికతను ప్రారంభించి ఏళ్ల గడిచిపోయాయి. ఇప్పుడు ఏ కార్పొరేట్ సంస్థలైతే 5జి సాంకేతికతను అందించడానికి ఉరుకులు పెడుతున్నాయో, దాదాపుగా అవే సంస్థలు 4జి సాంకేతికతను కూడా మార్కెట్ చేశాయి. అయితే, దేశంలో అన్ని మారుమూల ప్రాంతాలకు 4జి సేవలు అందాయా అంటే లేదనే సమాధానం వస్తుంది. కరోనా రక్కసి కోరలు చాచి విరుచుకుపడిన సమయంలో దేశంలో డిజిటల్ అంతరం ఎంతగా ఉందో స్పష్టంగా చూశాం. స్మార్ట్ ఫోన్లు కొనలేని దుస్థితిలో దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలు వున్నాయన్న సంగతిని కరోనా బట్టబయలు చేసింది. స్మార్ట్ ఫోన్లు ఉన్న వారు కూడా సిగల్ అందక చెట్లు, గుట్టలు ఎక్కి నానా తంటాలు పడాల్సిన దుస్థితి ఎందుకు ఏర్పడింది? ప్రధాని వత్తాసు పలికిన కార్పొరేట్ సంస్థలు గిట్టుబాటు కాదన్న కారణంతో సిగల్స్‌కు అవసరమైన మౌలిక వనరులను ఆ ప్రాంతాల్లో ఏర్పాటు చేయకపోవడం వల్లే కదా! ఇప్పుడు ఆ సంస్థలకే 5జి సేవలను అప్పగించి డిజిటల్ సమానత్వాన్ని సాధిస్తామంటే నమ్మడం ఎలా? ప్రభుత్వరం బిఎస్‌ఎన్‌ఎల్ దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంది. టెలికాం వ్యవస్థను, టెలిఫోన్‌ను సామాన్యుడికి చేరువగా తీసుకువెళ్లింది. 3జి సాంకేతికతను దేశంలో ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆ సంస్థదే! ఒకప్పుడు దేశానికి 3జి సాంకేతికతను పరిచయం చేసిన బిఎస్‌ఎన్‌ఎల్ ఇంకా 4జి లోకి అడుగు పెట్టనే లేదు! ఈ ఏడాది నవంబర్‌లో ఆ సంస్థ 4జి లోకి అడుగు పెడుతుందని, వచ్చే ఏడాది చివరినాటికి 5జి సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని చెబుతున్నారు. ఇది ఆచరణలోకి వచ్చేంతవరకు సందేహమే! మరోవైపు పాలక వర్గాల సహకారంతో జియో, ఎయిర్‌టెల్, వోడా వంటి కార్పొరేట్లు బిఎస్‌ఎన్‌ఎల్ మార్కెట్‌ను పట్టణ ప్రాంతాల్లో కబ్జా చేశాయి. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా 24,680 గ్రామాలకు 4జి సేవలు అందడం లేదు. వాస్తవంలో ఈ సంఖ్య ఇంకా ఎక్కువ ఉండే అవకాశం ఉంది. ఈ గ్రామాలకు ఆ సేవలను విస్తరింపచేయడానికి ఘనత వహించిన కార్పొరేట్లు ముందుకు రావడం లేదు. భద్రతా కారణాల రీత్యా సున్నితమైన ప్రాంతాల్లోనూ, ఉగ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోనూ ఇంకా 2జి సాంకేతికతనే కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని ప్రజానీకం కూడా పూర్తి స్థాయిలో ఇంటర్‌నెట్‌ను అందిపుచ్చుకుంటేనే ప్రధాని చెప్పిన టెలికాం విప్లవం సాకారమవుతుంది. అది జరగాలంటే, డిజిటల్ కనెక్టివిటీని మారుమూల ప్రాంతాలకు విస్తరిం చడంతో పాటు, డేటా ధరను అందుబాటులో ఉంచి తీరాలి. బిఎస్‌ఎన్‌ఎల్ నూరు శాతం దేశీయ పరిజ్ఞానాన్ని వినియోగించి 4జి సాంకేతికను రూపొందించింది. 5జి కి కూడా అదే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఆత్మనిర్భర్ భారత్ పేరుతో స్వదేశీ జపం చేసే మోడీ సర్కారుకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బిఎస్‌ఎన్‌ఎల్ 4జి ని ప్రజానీకానికి అందించాలి. 5జి సాంకేతికకు అవసరమైన స్పెక్ట్రమ్‌ను కేటాయించడంతో పాటు అడ్డంకులు తొలగించాలి. దీనివల్ల డేటా ధరలు తగ్గుముఖం పడతాయి. ఆత్మనిర్భర్ భారత్ నినాదాన్ని ఆచరణలో చూపిన తొలి ప్రభుత్వ రంగ సంస్థగా బిఎస్‌ఎన్‌ఎల్ నిలుస్తుంది. దీంతో పాటు ఆ సంస్థ పునరుద్ధరణకు ప్రకటించిన 67,464 కోట్ల రూపాయల ప్యాకేజిని తక్షణం విడుదల చేసి, విస్తరణ పనులు ముమ్మరం చేయాలి. అప్పుడే డిజిటల్ లక్ష్యాలు దేశ ప్రజలందరికీ అందుతాయి.

## విశాఖకు వచ్చిన నిధులు, వాటితో చేపట్టిన కార్యక్రమాలు, ప్రగతి, నీతి అయోగ్ నిర్దేశించిన అభివృద్ధి సూచనలపై సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ క్లీనిక్ లను ఇండియా టూ జర్మనీ అంబాసిడర్ పర్వతనేని హరీష్ మరియు ఇండియా టూ నార్వే అంబాసిడర్ డా.బి బాల బాస్కర్ లు అధికారులతో కలిసి పరిశీలించి అభినందించారు. సోమవారం ఉదయం ఇండియా టూ జర్మనీ మరియు ఇండియా టూ నార్వే అంబాసిడర్లు అధికారులతో కలిసి జిల్లాలో భీమునిపట్నం మండలం MPUP, KGBV స్కూలు, ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలోని YSR హెల్త్ క్లీనిక్ , బొండపాలెం లోని అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి విధ్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా వారు నాడు నేడు క్రింద పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఏర్పాటు, కరిక్యులమ్, పాఠశాలల్లో బోధనా పద్దతులు, టెక్ట్ బుక్స్, డిక్షనరీలో అర్థాలు తెలుసుకోవడం, ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు, ఆన్లైన్ అటెండెన్స్, విధ్యార్థుల గైరు హాజరు సమాచారము పేరెంట్స్ కు తెలియజేయుట, మిడ్ -డే మీల్, టాయ్లెట్స్ పరిశుభ్రత, కిచెన్ గార్డెన్స్, కెజిబివిలలో క్రాఫ్ట్ వర్క్స్ మొదలగు విషయాలను పరిశీలించి మెచ్చుకున్నారు. తదుపరి సొంత్యాం గ్రామంలోని అమృత్ సరోవర్ లో భాగంగా అభివృద్ధి చేసిన చెరువు సందర్శించి దాని ఆనకట్టు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తో కలిసి స్థానిక హొటల్ ఆస్పిరేషనల్ జిల్లా సంబంధిత పథకాల అమలును అధికారులతో కలసి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ (SCA) మరియు ఆస్పిరేషనల్ జిల్లా అయిన విశాఖకు వచ్చిన నిధులు, వాటితో చేపట్టిన కార్యక్రమాలు, ప్రగతి, నీతి అయోగ్ నిర్దేశించిన అభివృద్ధి సూచనలపై సమీక్ష గావించారు.

ఈ సమావేశంలో పాడేరు సబ్ కలక్టరు వి.అభిషేక్, సిపిఓ వి.శ్రీనివాసరావు , డిఎమ్ బీహెచ్ఓ కె.విజయలక్ష్మి, పిడి ఐసిడియస్ రాజేశ్వరి, డిఈఓ చంద్రకళ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో క్రిమినల్స్ ఉండొద్దనేదే నా ఆశయం..

మాట్లాడారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ నేత నాగబాబు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

"కుల గొడవలతో ఆంధ్రప్రదేశ్ నిస్సారమైపోతోంది. ఒకసారి తమిళనాడు.. మరోసారి తెలంగాణ తరిమేశాయి. ఇప్పుడు అంతర్గత గొడవలతో మనమే నష్టపోతున్నాం. రాజధాని గురించి ఎవరూ ఏమీ మాట్లాడకూడదనే ఉద్దేశంతోనే వైకాపా ఇలా చేస్తోంది. ఇతర పార్టీలను భయపెట్టి అదుపులో ఉంచాలనేది వైకాపా వ్యూహం. జనసేన సంస్థాగత నిర్మాణం కోసమే పర్యటనలు చేస్తున్నా. అధికారంలో ఉన్న పార్టీ గర్జించడమేంటి? వైకాపా కోరుకుంటున్న హింసను మేం ఇవ్వలేం. మంత్రుల కార్లపై దాడి జరుగుతుంటే పోలీసులు ఏమైపోయారు? విమానాశ్రయంలో కోడి కత్తి ఘటనపై ఇప్పటికే చర్యలు లేవు. వైకాపా శ్రేణులు ఎన్ని దాడులు చేస్తున్నా పోలీసులు ఎలాంటి కేసులు నమోదు చేయట్లేదు. వైకాపా శ్రేణులు దాడి చేస్తే.. భావప్రకటన అని అప్పటి డీజీపీ సమర్థించారు. వైకాపా శ్రేణులు రాళ్లు విసిరితే భావ స్వేచ్ఛ... ఇతర పార్టీలు నినాదాలు చేస్తే అన్ని సెక్షన్లు వర్తిస్తాయా?" అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

రాజకీయాల్లో క్రిమినల్స్ ఉండొద్దనేదే నా ఆశయం..

"పోలీసు వ్యవస్థ, సిబ్బందిపై నాకు కోపం లేదు. విశాఖలో నన్ను రెచ్చగొట్టి గొడవ జరిగేలా చేయాలని చూశారు. ఎంత రెచ్చగొట్టినా నేను సంయమనంతో వ్యవహరించా. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు క్రిమినల్స్‌కు సెల్యూట్ చేసే దారుణ వ్యవస్థ మనది. రాజకీయాల్లో క్రిమినల్స్ ఉండొద్దనేది నా ఆశయం. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విశాఖ దసపల్లా భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయి. ఉత్తరాంధ్ర మీద ప్రేమ ఉంటే సైనికులకు చెందిన 71 ఎకరాల భూమిని ఎందుకు ఆక్రమిస్తారు? వైకాపా నేతలు చేసే భూకబ్జాలు బయటపడతాయనే జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు" అని పవన్ అన్నారు.

రాష్ట్రం బాగుపడాలంటే వైకాపా నుంచి విముక్తి పొందాలి...

ఆంధ్రప్రదేశ్ నుంచే రాయలసీమకు ఎక్కువ మంది ముఖ్యమంత్రులు వచ్చారు. అంత మంది సీఎంలు వచ్చినా.. రాయలసీమ ఎందుకు వెనుకబడి ఉంది. అధికారమంతా ఒక కుటుంబం చేతిలో పెట్టుకొని అధికార వికేంద్రీకరణ గురించి మాట్లాడుతున్నారు. రాష్ట్రం బాగుపడాలంటే వైకాపా నుంచి విముక్తి పొందాలి. అంతకంటే వేరే మార్గం లేదు. క్రిమినల్ పొలిటికల్ మైండ్‌సెట్ ఉన్న నేతలను పరిపాలన వ్యవస్థ నుంచి దూరం చేయాలి. అది జరిగేంతవరకు ఏపీ అభివృద్ధి చెందదు. భవిష్యత్ తరానికి అది మంచిది కాదు. వైకాపా అరాచకాలకు వ్యతిరేకంగా జనసేన పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. వైకాపా నుంచి ఏపీని విముక్తి చేయడమే మా లక్ష్యం. వైకాపాను గద్దె దించడం ఖాయం. ఆ దిశగా జనసేన అడుగులు వేస్తుంది. వైకాపా విముక్త ఏపీ కోసమే వచ్చే ఎన్నికల్లో పోరాడతాం" అని పవన్ వెల్లడించారు.

ఇది ముమ్మాటికీ దుర్మార్గమైన చర్య: నాదెండ్ల

నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. "విశాఖలో 'జనవాణి' కార్యక్రమాన్ని అడ్డుకోవాలని కుట్ర చేశారు. తాడేపల్లి నుంచి వస్తున్న ఆదేశాల మేరకు రాష్ట్రంలో పోలీసులు పని చేస్తున్నారు. పోలీసులపై ఒత్తిడి చేసి పవన్ కల్యాణ్‌ను విశాఖలో ఇబ్బంది పెట్టారు. వైకాపా చేపట్టిన 'విశాఖ గర్జన' విఫలం కావడంతో పవన్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. 105 మందిపై హత్యాయత్నం కేసు పెట్టారు. ఇది ముమ్మాటికీ దుర్మార్గమైన చర్య. ఒక పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవడం అప్రజాస్వామికం. కార్యకర్తలకు అభివాదం కూడా చేయొద్దని ఆంక్షలు విధించడం దారుణం. విశాఖ గర్జనకు లేని ఆంక్షలు పవన్ కల్యాణ్ జనవాణికే ఎందుకు వర్తిస్తాయి? రుషికొండ తవ్వకాలను పరిశీలించకుండా అనేక సార్లు అడ్డుకున్నారు" అని తెలిపారు.

## కవి సమయం

### 'సంస్కరించుకుందాం'

అంకితభావం... త్యాగనిరతి... సేవా ధృక్పథం లాంటి
ఆదర్శభావ లక్షణాల ఆనవాళ్లు అంతరించి పోతుంటే...
అవినీతి... ఉన్మాదం... ఉగ్రవాదపు పోకడల
ఊడలు పాకుతూ... ఉసురులు పోసుకుని... ఊపిరిలు హరిస్తుంటే...
విజ్ఞత... విలువలు... విధేయతలను జనం విస్మరిస్తుంటే...
మానవీయ సంబంధాలు మరుగున పడిపోతుంటే...
మమతానురాగాలు మసకబారి పోతుంటే...
ఘన సంస్కృతిని నేడు గెద్దల పాలు చేస్తుంటే...
ప్రగతీ ఉంది... దిగజారుడుతనం పెరిగింది
ఉపేక్షిస్తే... మన ఔనత్యాన్ని కోల్పోతాం
జాగృతమై మనం... సంస్కరించే దిశగా సాగుదాం...

...రచయిత
కె.వి.ఎస్. నరసింహం

## పంచాంగం

| మాసం : ఆశ్వీయుజ ; తిథి :అష్టమి ఉ9.45; పుష్యమి పూర్తి; ప.వ.1.13ల 3.00. | మంగళవారం 18-10-2022 |
|---|---|

a **మేషం** : ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. b **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. C **మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. d **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. e **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. చేపట్టిన పనులు అర్థాంతరంగా ముగించాల్సి వస్తుంది. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. f **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. g **తుల** : కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. h **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. i **ధనుస్సు** : స్త్రీలకు అలంకరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. j **మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నాలలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చుకోకండి. k **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లోని వారి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు. L **మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. ఆరోగ్యం విషయంలో అధికమైన జాగ్రత్త అవసరం. అవివాహితులకు శుభదాయకమైన వార్తలు తెలుస్తాయి. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

# గౌతమ బుద్ధుని చరిత్ర



క్రీస్తు పూర్వం 2556 సం॥లో శాక్య వంశం నందు శుద్ధోదన, మహా మాయ పుణ్య దంపతులకు సిద్ధార్థుడు జన్మించినాడు. తన 29వ ఏట శాక్య రాజ్యానికి, కొలియ రాజ్యానికి మధ్య జలాల పంపకాలలో ఘర్షణ తలెత్తి యుద్ధంగా మారినప్పుడు ఆ యుద్ధాన్ని వ్యతిరేకించిన కారణంగా రాజ్యాన్ని, భార్య బిడ్డలని వదిలి వైశాఖి పౌర్ణమినాడు మహాభినిష్క్రమణ చేయడం జరిగింది. మానవాళికి అసలు దుఃఖం ఎందుకు వస్తుంది.

అని శోధించే భాగంలో అనేక గురువలని కలిసినా సమాధానం లభించక స్వయంగా తెలిసికొనుటకు బుద్ధగయ(పాట్నా) నందు 49రోజులు తనలో తాను శోధించుకుని (ధ్యానం ద్వారా) ప్రకృతి ధర్మాన్ని (అనిత్యత) పనులకు మూలమైన మనసుని ఆవిష్కరించడం జరిగింది.

అదేవిధంగా వైశాఖ పౌర్ణమి రోజున జ్ఞానోదయమైన సిద్ధార్థుడు బుద్ధుడైనాడు.

దుఃఖానికి కారణం మితిమీరిన చెడు కోరికలు, అత్యాశ, కోపం, ద్వేషం, చెడు వ్యామోహం (ప్రియులతో వియోగం, అప్రియులతో సహవాసం, పేదరికం, అసంతృప్తి, విచారాలు, నిరాశ మొ॥నవి) అని పేర్కొన్నారు.

ఆ కాలంలో దేవుడు, ఆత్మ, స్వర్గం, నరకం, యజ్ఞాలు, జంతుబలులు, మూఢనమ్మకాలు, కర్మకాండలు, పిండదానాలు, కులాల బానిసత్వంతో అంతటా అజ్ఞానంతో కూడిన అంధకారం ఆవరించి ఉన్నది.

మనిషి ఆత్మ, పరమాత్మలను నమ్మడానికి కారణం తనలోని చెడు కోరకలను సమర్థించుకోవడానికి వీటిన్నంటినీ రూపుమాపి గౌతమబుద్ధుడు తన ధర్మంలో మనిషి, మనసు, నీతి, సమత, స్వేచ్ఛ, సోదరభావం, ప్రజ్ఞ, కరుణ, శీలం, మైత్రి, స్వచ్ఛత, ప్రతీది అశాశ్వతం, ధనాపేక్ష లేకుండా కార్యాకారణ సిద్ధాంతం, నిర్మాణంతో విశ్వాన్ని వెలుగుతో నింపడం జరిగింది.

అనగా ఇంద్రియాలను అదుపుచేసి తన మనసుని జయించినప్పుడే అతను ప్రపంచ విజేత అని చెప్పడం జరిగింది.

ప్రతి మనిషికి కోపం, ద్వేషం, చెడు వ్యామోహాలను జయించినప్పుడే ముక్తి అని ఆ మార్గాన్ని అష్టాంగమార్గం (లేదా) మధ్యమ

## సంకీర్తన

మార్గం అంటారు.

అందులో 1)సరైన చూపు 2)సరైన ఆశయం 3)సరైన చర్యలు 4)సరైన వాక్కు 5)సరైన సంపాద 6)సరైన కృషి 7)సరైన ధ్యానం (కుశల బుద్ధి)లను పొందుపరచడం జరిగింది. పై వాటిని ఆచరిస్తే మనిషిలో చెడు కోరికలు, కోపం, ద్వేషం, వ్యామోహం తొలగిపోతాయి.

అదేవిధంగా మోక్షానికి శరీరాన్ని ఉపవాసాలతో పీడించడం, విపరీత సుఖభోగాలు అనుభవించడం తప్పు అని మనసులోని భ్రమలను తొలగించి తనను తాను అదుపుచేయడం ద్వారానే ప్రతి మనిషికి శాంతి, వాస్తవ దృష్టి ముక్తి, జ్ఞానాన్ని పొందినప్పుడు నిర్మాణ మార్గం లభిస్తుంది. ఈ విధంగా మనిషికి, వ్యవస్థకి వ్యక్తి సుఖం, సమిష్టి సుఖం లభింపచేసేదే అసలైన ధర్మం ని మనకు గౌతమబుద్ధుడు వివరించడం జరిగింది.

# అసమానతలు లేని సమాజమే వైసీపీ ధ్యేయం

**- ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు**
**- ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు**
**- నాగయ్యపేట పంచాయతీలో రెండో రోజు గడప గడపకు కార్యక్రమం**





దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో ఎటువంటి అసమానతలు లేని సమాజం కోసం వైసిపి ప్రభుత్వం ఏర్పడిందని ఆ దిశగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ధైర్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడప తొక్క గలుగుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని నాగయ్యపేట సచివాలయం పరిధిలోని సీతంపేట, వేచలపువారి కల్లాలలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజల కష్టాలు, సమస్యలు వింటూ ముందుకు సాగారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనాగయ్యపేట సచివాలయం పరిధిలో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఇంకా కొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతూ పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. ఇంకా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అత్యవసరంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు కోరకు మరో ఇరవై లక్షలు రూపాయలు,జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందిచుటకు దాదాపుగా పంచాయతీలో ఉన్న అన్ని శివారు గ్రామాల్లో ఒక కోటి అరవై లక్షలు రూపాయలు నిధులు మంజూరుచేసి తక్షణం పనులు జరిపించడానికి అధికార్లుకు అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాశీపురం ఎంపీటీసీ వంటాకు పైడితల్లమ్మ శ్రీను , నాగయ్యపేట గ్రామ మాజీ సర్పంచ్ జామి మహాలక్ష్మి గోవింద ,మాజీ ఎంపీటీసీ దాసరి లక్ష్మి గోవింద గారు,గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంటాకు శ్రీను, జామి గోవింద , జామి అక్కునాయుడు, అదిరెడ్డి సూర్య నారాయణ, చిటిమిరెడ్డి నాయుడు, తమటపు శంభునాయుడు , కొమ్మినేని సన్యాసి నాయుడు గారు, కడారి రమణ, జామి మంగబాబు, జామి పోలినాయుడు గారు, బీల ఈశ్వరరావు, జాగరపు లక్ష్మయ్య, కొట్టాడ కృష్ణమ్మ, గాడి రాము దేవర సూరిబాబు, వంక బంగారమ్మ, దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వరధపురెడ్డి సన్యాసి నాయుడు (లలితా నాయుడు), కె.వి రమణ, పాఠశాల కమిటీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,జిల్లా, మండల స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, కోపరేటివ్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు నియోజకవర్గ ఓటర్లు నమోదు చేసుకోండి

**ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కావాలి : శెట్టి రాజు అనంతగిరి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి**





అనంతగిరి (విజయభాను న్యూస్) : పట్టభద్రుల ఓటరు నమోదు అక్టోబర్ 2022 నుండి ప్రారంభమైందని . అల్లూరి సీతారామరాజు జిల్లా యువమోర్చఅధ్యక్షుడు పాండవుల బంగారు నాయుడు తెలిపారు. కొత్త ఓటర్ల జాబితాల ను తహసీల్దార్ మరియు జోనల్ కమిషనర్ కార్యాలయాల్లో నమోదు చేసుకోవాలని బి జే పి అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు పిలుపునిచ్చారు. అక్టోబర్ 2019 నాటికి డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. భారతదేశం లోని ఏదైనా విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ విద్యార్హతలు కలిగిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులు అని , వారు పైన పేర్కొన్న విధంగా జిల్లాలలో ఎక్కడో ఒక దగ్గర స్థానిక చిరునామా ధ్రువ పత్రం కలిగి అర్హత ఉన్న ఎవరైనా ఫారమ్ 18 కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. సంబంధిత విశ్వవిద్యాలయం లేదా సంస్థ జారీ చేసిన ఒరిజినల్ డిగ్రీ / డిప్లొమా సర్టిఫికేట్ తో నిర్ణీత ధృవీకరణ తర్వాత జిల్లా యొక్క నోటరీ పబ్లిక్ చేత ధృవీకరించబడిన సర్టిఫికేట్ కాపీని జతచేయాలని . ఉద్యోగి పనిచేస్తున్న సంస్థలు ధృవీకరించబడిన డిగ్రీ / డిప్లొమా సర్టిఫికేట్ ను ఆ సంస్థ అధిపతి . ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలన్నారు.10 వ తరగతి తర్వాత నేరుగా దూరవిద్యలో డిగ్రీ పూర్తి చేసిన వారు జత చేసి అందరూ కలసి గ్రూపుగా దరఖాస్తులు అందచేయ వచ్చుఅన్నారు. డిప్లొమా హోల్డర్లు విద్యా విధానం లో చదివినవారు గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసు కోవచ్చు అన్నారు . అసెంబ్లీలో తమ బీజేపీ కార్యకర్తలు ద్వారా కూడా నమోదు పత్రాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. పై ఆధార్ కార్డు, సాధారణ ఓటరు కార్డు నెంబర్లు రాయాలి. చిరునామా ధ్రువ పత్రం కై ఏదో ఒకటి సంబంధిత అధికారులు కు ఇవ్వాలని కోరారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రం బాగు

**పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**




కొయ్యూరు (విజయభాను న్యూస్) : చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని పాడేరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆరోపించారు. కొయ్యూరు మండలం కొత్తతుమ్మలబంద, కర్ణిక పాలెం, బొర్రంపేట, కంఠారం గ్రామాల్లో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ జగన్ రేట్లన్ని పూర్తిగా తగ్గిస్తామని చెప్పి గద్దెనెక్కిన జగన్ గెలిచాక ధరలు పెంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు, బస్ చార్జీలు విపరీతంగా పెంచారన్నారు. మూడు రాజధానులు వల్ల విశాఖ జిల్లాకు ఉత్తరాంధ్రకు ఒరిగేదేమీ లేదన్నారు. మూడు రాజధానులు వల్ల కేవలం వైసిపి నేతలకు మాత్రమే లబ్ధి తప్ప మరేమీ ఉండదన్నారు. ఇప్పటికే రుషికొండని బోడిగుండు చేశారని, ఇప్పటికే వైసిపి నేతలు భూదందా వార్తా పత్రికల ద్వారా చూశామని, జగన్ రెడిని గద్దె దించకపోతే ఆంధ్రప్రదేశ్ మనుగడ కష్టమన్నారు. నిత్యావసర ధరలు తగ్గలన్నా, అభివృద్ధి కావాలన్నా, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామమూర్తి, రాజేంద్రపాలెం సర్పంచ్ పీతా సింహాచలం, నడింపాలెం సర్పంచ్ పి.రాము, మండల కార్యదర్శిలు లేగుల పుష్పలత, మాతే గణేష్, అరకు పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి సాంబశివరావు, పాడేరు నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి కురుజు శ్రీనుబాబు, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పొట్టుకూరి సన్యాసిరావు, టిఎన్ఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పండు, పాడేరు తెలుగు మహిళ కార్యదర్శి కొండ గోకిరి రత్నం, శరభన్నపాలెం మాజీ సర్పంచ్ దారకొండ నారాయణమూర్తి, కొయ్యూరు మండలం సోషల్ మీడియా కన్వీనర్ జంపా వెంకటరమణ, ఆడాకుల పంచాయతీ కూనిశెట్టి జోగారావు, పండు, అప్పారావు, బూత్ కన్వీనర్లు గాలి చిన్నారావు, చేవల ప్రసాద్, వార కొండలరావు, ఉల్లి లక్ష్మణ్, బండిని సన్యాసి రావు, వనగల స్వామి నాయుడు, నాయకులు ఎరుక నాయుడు, కొర్రు పుల్లయ్య, కాకూరి బాలయ్య, తుమ్మల బంద రాంబాబు, కొమ్మిక పంచాయతీ దేవత, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



ఐ పోలవరం (విజయభాను న్యూస్) : ఐ.పోలవరం మండలం గుత్తెనదీవి జి వేమవరం రంగా బొమ్మ సెంటర్ లో డ్రైనేజీ సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం తమ సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. రెండు పంచాయతీలకి సరిహద్దులో ఉన్న రోడ్డు మార్గంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఆ ప్రాంతమంతా ఆ పారిశుద్ధ్యం తాండవిస్తుంది. కొద్దిపాటి వర్షానికి నీరు నిలిచిపోయి రహదారులు చెరువులను తలపిస్తు న్నాయి. నిత్యం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు ,గ్రామస్తులు ఆ నీటిలో నుండి వెళ్లి రావడానికి నరక యాతన అనుభవిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయి నివాసాల వద్దకు మురికి నీరు చేరుతుందని, త్రాగునీటిలో కూడా ఆ నీరు కలుషితమై రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి నీటిలో రాకపోకలు సాగిస్తున్న వారికి చర్మ సంబంధిత వ్యాధులు ప్రబలి అనారోగ్యం పాలవుతున్నారని వాపోతున్నారు. నీరు నిలిచిపోవడం వల్ల దోమల వ్యాపించి పందులతో తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని, ఎన్నిసార్లు తమ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువెళ్లిన ఏమీ పట్టనట్లే వ్యవహరిస్తున్నారని స్కై విజన్ వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అతి భారీ వర్షాలు కురిసిన సమయంలో ఈ మురికి నీరు సమీపంలో ఉన్న పాఠశాలల్లోకి చేరుతుందని, గత ఐదు సంవత్సరాల నుండి ఈ సమస్యతో బాధ పడుతున్న పట్టించుకునే నాధులే కరువయ్యారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి డ్రైనేజీ సమస్యకు మోక్షం కలిగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏపీ వెలుగు వివోఏ ఉద్యోగుల జిల్లా కమిటీ ఎన్నిక





అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు: ఏపీ వెలుగు వివోఏ ఉద్యోగుల అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షులుగా భాను, ప్రధాన కార్యదర్శి ఎల్బీ రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు గా కోశాధికారి సత్తిబాబు, ఉపాధ్యక్షులుగా, జ్యోతి, దినేష్, మల్లేష్,సహాయ కార్యదర్శిగా చంటి, వరలక్ష్మి, శ్రీదేవి, రంజిత, మహేష్, గౌరవ అధ్యక్షులుగా వి.ఉమా మహేశ్వరరావు తోపాటు15 మందితో జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వర రావు, వెలుగు ఉద్యోగుల రాష్ట్రనాయకులు రూప, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ అవగాహన ర్యాలీ లో పాల్గొన్న నగర మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : క్యూటం స్పెషల్టీ డయాగ్నోసిస్ ఆధ్వర్యంలో ఆదివారం బీచ్ రోడ్ వై ఎం సి వద్ద నిర్వహించిన క్యాన్సర్ అవగాహన ర్యాలీ లో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో ముఖ్యమైనది క్యాన్సర్ అని దాని బారిన పడకుండా తీసుకోవలసిన చర్యలు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. రొమ్ము క్యాన్సరు, బెస్ట్ క్యాన్సర్ ఎక్కువగా 40 సంవత్సరాలు పైబడిన వారికే వస్తున్నాయని, మద్యం సేవించడం, ఊబ కాయం, పుగాకు వాడుకతో పాటు శరీర వ్యాయామం లేనందున వాడడం వలన ఈ వ్యాధి అధికంగా వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మనము మన ఆహార అలవాట్లను మార్పు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధిక కొవ్వు తినే వారిలో కొవ్వు కణితలు ఏర్పడి అవి క్యాన్సర్గా మారే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మంచి ఆహారంతో పాటు శరీర వ్యాయామం యోగ తప్పనిసరిగా చేయాలని ఆమె యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్యూటం స్పెషల్టీ డయాగ్నోసిస్ యాజమాన్యం డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం

భీమునిపట్నం (విజయభాను న్యూస్ ) : భీమిలి నీడి వెల్ఫేర్ అధ్వర్యంలో శంకర్ ఐ ఫౌండేషన్ సహకారంతో తగరపువలస సాయి రవీంద్ర స్కూల్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 220 మందికి ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 75 మందికి ఆపరేషన్ చేయవలసి వుందని వైద్యులు తెలియజేశారు. వీరందరికీ విశాఖ శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించడంతో పాటు, భోజన సౌకర్యం కూడా కల్పిస్తామని శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలియ జేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారిలో కళ్ళజోడు అవసరమైన వారందరికీ భీమిలి నీడి వెల్ఫేర్ తరపున ఉచితంగా కళ్ళద్దాలు అందజేస్తామని భీమిలి నీడి వెల్ఫేర్ ప్రతినిధులు తెలియజేశారు. తగరపువలస పరిసర ప్రాంత ప్రజల కోసం ఇక్కడ ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని భీమిలి నీడి వెల్ఫేర్ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నీడి వెల్ఫేర్ సభ్యులు శ్రీనివాస్ కైతపల్లి, సతీష్ వాండ్రాసి, వెంపాడ శ్రీనివాస రెడ్డి, ఆదిత్య ముమ్మిడిశెట్టి, సూర్య శ్రీనివాస్ ముసునూరి, అరుణ్ కుమార్, జి ఆర్ ఉమ తదితరులు పాల్గొన్నారు.



యానాం (విజయభాను న్యూస్) : స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినులు అక్టోబర్ 14 న పుదుచ్చేరి నందు నిర్వహించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ మ్యూజియం, బెంగళూరు వారు నిర్వహిం చిన రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో పాల్గొని బెస్ట్ స్క్రిప్ట్ అవార్డ్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ నళిని తెలిపారు.

కోవిడ్ టైం లో కార్పొరేట్ ఆసుపత్రుల తీరు, వాక్సిన్ తయారు చేయడంలో భారత శాస్త్రవేత్తల గొప్పతనం చాటిచెప్పిన కథనంతో'స్టోరీ ఆఫ్ వాక్సిన్స్' అనే అంశంతో 8 మంది విద్యార్థి నులు ప్రదర్శించిన ఈ నాటకం పుదుచ్చేరిలో పలువురు ప్రముఖుల ప్రశంసలు అందుకుంది.

స్క్రిప్టు రచించిన ఫైన్ ఆర్ట్స్ టీచర్ ముమ్మిడి వీర నాగ ప్రసాద్, గైడ్ టీచర్లు పెద్దింటి విజయలక్ష్మి, గ్రంధి సునీత, హరిత, మాధవి, వినయ్ తదితరు లను ప్రాంతీయ విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ అభినందించారు.

## బీసీ లు రాజ్యాధికారం సాధించుకునే రోజు అతి దగ్గర లోనే ఉంది

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బీసీ లు రాజ్యాధికారం సాధించుకునే రోజు అతి దగ్గర లోనే ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం హైదరాబాద్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాబోయే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో బీసీ ల సత్తా చాటుదాం పోస్టర్ కృష్ణయ్య ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భవిష్యత్తు బీసీ లదే అని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతీ బీసీ పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటు నమోదు చేసుకుని ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి మాట్లాడుతూ పాలనా వ్యవస్థను మార్చే గొప్ప అవకాశం బీసీ ల ముందున్నారు. ఉత్తరాంధ్రలో అధిక సంఖ్యలో బీసీలు ఉన్నారని,బీసీ ఓటర్లు పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థి భవితవ్యాన్ని నిర్ణయించగలరన్నారు.త్వరలో ఉత్తరాంధ్రలో వాడవాడలా శిబిరాలు ఏర్పాటుచేసి బీసీ పట్టభద్రులకు ఓటు నమోదుపై అవగాహనా కల్పిస్తామని కుమార స్వామి తెలిపారు.

## ఎస్ ఎస్ ఓ ఎస్ బాలల గ్రామంలో బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం





భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక ఎస్ ఎస్ ఓ ఎస్ బాలల గ్రామంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బాలికలను చైతన్య పరుస్తూ జిల్లా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా బాల్యవివాహాలు చేసేందుకు ఏర్పాటు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 10 98 కు ఫోన్ ద్వారా తెలిపి నట్లయితే చర్యలు తీసుకుంటా మని ఆయన అన్నారు ఈ సందర్భంగా బాలికలు దీపాలు వెలిగించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకొని విశాఖ నేచర్ సైన్స్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఏ వరప్రసాద్ బాలికల ఎదుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఎస్ డైరెక్టర్ కె రవీంద్ర, సిబ్బంది కృష్ణవేణి రెడ్డి, దుర్గరాజు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం దన్నుగా నిలుస్తోంది

**- జిల్లా లో రూ. 68.71 కోట్ల రైతు భరోసా జమ - 85 శాతం ఇ- క్రాప్ బుకింగ్ - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



అల్లూరిజిల్లా.విజయభాను. పాడేరు: వ్యవసాయ అభివృద్ధికి, రైతులకు ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కాఫీ హౌస్లో నాలుగవ ఏడాది రెండవ విడత వై ఎస్సార్ రైతు భరోసా - పీ ఎం కిసాన్ పథకం సాయం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1, లక్ష 63,వేల మంది రైతులకు రూ.68.71 కోట్ల రైతు భరోసాను ప్రభుత్వం రైతుల ఖాతాలకు జమ చేసిందన్నారు. ఏజెన్సీలో రెండు రకాల భూములున్నాయని అన్నారు. ప్రధానంగా వ్యవసాయ భూములు, అటవీ భూములు ఉన్నాయని చెప్పారు.2019 నుండి ఇప్పటి వరకు 69 వేల ఎకరాల అటవీ భూములకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పంపిణీ చేసామన్నారు. మరో ఆరు వేల ఎకరాలకు పట్టాలు పంపిణీ చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13 వేల 500లు రైతు భరోసా అందిస్తోందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చెక్ డ్యాంల నిర్మాణాలు, మరమ్మతులకు చర్యలు చేపడతామని అన్నారు. ఈ ఏడాది 5 వేల మెట్రిక్ టన్నుల కాఫీ సేకరణకు లక్ష్యంగా నిర్దేశించామని చెప్పారు. గిరిజన రైతులు భూములను గిరిభూమి పోర్టల్ లో నమోదు చేసుకుంటే ప్రభుత్వ పథకాలు మంజూరవు తాయన్నారు. మూడు లక్షల మంది రైతుల 2.60 లక్షల ఎకరాలకు 85శాతం ఇ-క్రాప్ బుకింగ్ చేయడం జరిగిందని చెప్పారు.అరకు పార్లమెంటు సభ్యురాలు మాధవి మాట్లాడుతూ ఏజెన్సీలో పోడుభూములకు అడగకుండానే ముఖ్యమంత్రి పట్టాలు పంపిణీ చేసి రైతు భరోసా అందిస్తున్నారని చెప్పారు. రైతు భరోసాను వ్యవసాయ పెట్టుబడులకు వినియోగించాలని సూచించారు. రైతు ఉత్పత్తులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తోందని దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగి చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్య లక్ష్మి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ప్రతీ రెండు వేల జనాభాకు ఒక రైతు భరోసా కేంద్రం నిర్మిస్తున్నారన్నారు. ఆర్ బి కెల ద్వారా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడం జరుగుతోందన్నారు.

ఏజెన్సీలో గిరిజన రైతులు ఎక్కువగా చిరుధాన్యాలు సాగు చేస్తున్నారని, చిరు ధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పించా లన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరల పట్టికను రైతు భరోసా కేంద్రాలలో ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం రూ.68.71కోట్ల రైతు భరోసా పీ ఎం కిసాన్ పథకం చెక్కును రైతులకు పంపిణీ చేసారు.ముందుగా దివంగత నేత వై ఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి అతి ధులు పూల మాలలు వేసి నివాళుల లర్పించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నంద్యాల జిల్లా ఆళ్ల గడ్డ నుండి వరుసగా నాలుగవ ఏడాది రెండవ విడత వై ఎస్సార్ రైతు భరోసా - పీ ఎం కిసాన్ పథకం లో రైతుల ఖాతాలకు జమ చేస్తున్న కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిని వ్యవసాయ ప్రదర్శనను తిలకించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు సరస్వతి, ఎంపి పి ఎస్ రత్నకుమారి, రాష్ట్ర ఆగ్రోస్ డైరెక్టర్ వనలబ సన్యాసి, జెడ్ పిటిసిలు, ఎంపిటిసిలు, రైతులు, వ్యవసాయ, ఉద్యా నవన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళ పొదుపు సంఘాల సేవా సంస్థ డాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లో బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ కార్యక్రమం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దక్షిణ నియోజకవర్గం 35 వార్డు పరిధిలో మహిళ పొదుపు సంఘాల సేవా సంస్థ డాన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహిళ లు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని స్వశక్తితో వారు కాళ్లపై వాళ్లు నిలబడాలని స్కిల్ డెవల ప్మెంట్ ట్రైనింగ్ లో భాగంగా వారికి బ్యూటిషన్ స్పెషల్ కోర్సు ఏర్పాటు చేసి 20 మందిని ఒక బ్యాచ్ గా ఏర్పాటుచేసి వారందరికీ కూడా బ్యూటిషన్ కోర్సులో ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా వినియోగించుకోవాలని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన పేదల ప్రజాప్రతినిధి మహిళా పక్షపాతి 35 వ వార్డు వైసిపి కార్పొరేటర్ భాస్కరరావు విచ్చేసి ప్రతి ఒక్క స్త్రీ కూడా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ప్రతి ఒక్క స్త్రీ కూడా స్వసక్తిపై వారి కాళ్లపై వారు నిలబడేందుకు ఈ యొక్క బ్యూటిషన్ కోర్స్ కుట్టు మిషన్లు అల్లికలు ఆర్థికంగా నిల దొక్కుకునేందుకు చాలా దహోదు పడు తుందని చెప్పడం జరిగింది. మహిళా సోదరీవ ణులకు వెన్నుదన్నుగా ఉంటున్న డాన్ ఫౌండేషన్ సంస్థను ఆయన ప్రశంసిస్తూ నా వంతు సహాయ సహకారాలు కూడా ఎప్పుడు కావాలంటే అప్పుడు అందించడం లో నేను ముందు ఉంటానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో డాన్ ఫౌండేషన్ సంస్థ ఇంచార్జ్ అప్పలరాజు ఫెడరేషన్ ప్రెసిడెంట్ తోటకూర గౌరీ, కంటిపల్లి వరలక్ష్మి బ్యూటిషన్ కోర్స్ ట్రైనింగ్ ఇచ్చే టీచర్ రమా దేవి, ఆర్పీలు సన్యాసమ్మ గారు దేవి ఆదిలక్ష్మి ఇంకా సమస్త ఆర్పీలు సమస్త నెంబర్లు పాల్గొనడం జరిగింది.

## భీమిలి కేజీబివిని సందర్శించిన జర్మనీ బృందం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : గొల్లల పాలెం లో ఉన్న కస్తుర్భా గాంధీ బాలి కల పాఠశాలను నీతి ఆయోగ్ ప్రోగ్రాంలో భాగంగా జర్మనీ ప్రతినిధుల బృందం సోమవారం సందర్శించారని ప్రిన్సి పాల్ గంగా కుమారి తెలియజేసారు. ఇండియన్ అంబాసిడర్ టు జర్మనీ పి. హరీష్, ఇండియన్ అంబాసిడర్ టు నార్వే బి. బాల భాస్కర్ ప్రతినిధుల బృందం జిల్లా విద్యా శాఖాధికారిని చంద్రకళ, అడిషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల విద్యా శాఖాదికారిని కె అమృత బాలమణి, డైట్ ప్రిన్సిపాల్ యు మాణిక్యం నాయుడుతో కలసి భీమిలి కేజీబివి పాఠశాలను సందర్శిం చారని ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేసారు. ముఖ్యంగా విద్యా ర్థుల నైపుణ్యాన్ని, పాఠశాల ప్రాంగ ణాన్ని, స్టోర్ రూమ్, లైబ్రరీ, లేబరేటరీ, ఈ - ప్లస్ క్లబ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి చెప్పిన సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారని ప్రిన్సిపాల్ తెలియజేసారు. బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బందితో పలు విషయాలపై మాట్లాడారని, ఇటీవల రాష్ట్ర స్థాయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో అత్యద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థి నులను జర్మనీ బృందం అభినందించిందని, పాఠ శాల నిర్వహణపై ఎంతో ఆనందం వ్యక్తం చేశారని ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేశారు.

## రైతులకు సాగునీరు అందించాలి

### జాయింట్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన దొడ్డి శ్రీను



అనకాపల్లి విజయభాను న్యూస్ : మునగపాక మండలం నాగులపల్లి ఉమ్మ లాడ ఒంపోలు గంగదేవిపేట తోటాడ గవర అనకాపల్లి గుండా ప్రవహించే నాగరాపల్లి ఛానల్ చెత్తాచెదారంతో మరియు పూడికతో నిండిపోవడం చేత మునగపాక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు నాగులపల్లి ఛానల్ సమీప గ్రామ రైతులతో కలిసి విజయరామరాజుపేట వద్ద గల గ్రోయిన్ నుండి నాగులపల్లి ఛానల్ ద్వారా పంట పొలాలకు నీరు అందించాలని చెత్తాచెదారం మరియు పూడిక తొలగించి కాలువను శు భ్రపరచాలని కోరుతూ అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారికి స్పందనలో వినతిపత్రం అందించారు. తదనంతరం దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగులపల్లి ఛానల్ విజయ రామరాజు పేట వద్ద మున్సిపాలిటీ మురికి నీరు చెత్తాచెదారం నిండిపోయి గ్రోయిన్ నుండి నాగులపల్లి ఛానల్ కు నీరు ప్రవహించట్లేదని పంట పొలాలకు ప్రవహించే కాలువలోకి మున్సిపాలిటీ మురికి నీరు రావటంపై గతంలో ఈ ఛానల్ సమీప రైతులు హైకోర్టును ఆశ్రయించగా సదర్ కోర్టు వారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కాలవను మున్సిపాలిటీ ఖర్చులతో శుభ్రం చేయాలని ఆర్డర్ వేసినప్పటికీ సదరు ఆర్డర్ ను మున్సిపాలిటీ అధికారులు కానీ ఇరిగేషన్ అధికారులు గానీ పట్టించుకోకపోవడం శోచనీయమని తక్షణమే రైతులు మేలు కోరే ప్రభుత్వం అయితే నాగులపల్లి ఛానల్ లో పేరుకుపోయిన పూడికను తొలగించి అలాగే ఆక్రమణ కు గురైన కాలువను రక్షించి నాగులపల్లి ఛానల్ ను కాపాడాలని అధికారులను కోరుతూ లేనిపక్షంలో రైతుతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షుడు ఉలింగల గోవింద్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఆడారి జనార్ధన్ మండల తెలుగు యువత అధ్యక్షుడు ఉలింగల సంతోష్ మండల కార్యవర్గ సభ్యుడు సూరిశెట్టి శివాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలమరశెట్టి నాగు పలమరశెట్టి మురళి కొలుసు వెంకట అప్పారావు ఒంపోలు ఉపసర్పంచ్ ఉలింగల సత్తిబాబు గూడూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత హోమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం :విజయభాను న్యూస్ స్థానిక చిన్న బజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 55 వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో 105 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు అందజేసామని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి జగన్నాధ రావు, టి జె మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే ఎస్ ఎన్ మూర్తి, కె చంద్ర శేఖర్, కే వి భానోజిరావు, కే శ్రీనివాసరావు,మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలంలో ఫార్మాసిటీ నిర్వాసిత గ్రామాలైన పాన్నూరు అగ్రహారం,లేమర్తి,కొత్తపాలెం,ఈ బోనంగి గ్రామాలకు సంబందించి 2007 సంవత్సరంనాటికి 21 సంవత్సరములు నిండిన అర్హులైన మేజర్ సన్స్ 147 మందికి లాటరీ పద్ధతిలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ వైకాపా మండలపార్టీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీసులో జరిగిన స్పందనలో డీఆర్వోకు వినతిపత్రం అందజేసారు.అర్హులైన 147 మంది జాబితాను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచురించిన విషయం తెలిసిందే.దీన్ని ఆసరాగా చేసుకుని ఫార్మానిర్వాసిత గ్రామాల నాయకులు మరియు అధికారులు కుమ్మక్కై ఒక్కొక్క లబ్దిదారుని నుంచి సుమారు 2 లక్షల నుంచి 3 లక్షల రూపాయలు వసూలు చేస్తూ లబ్దిదారునికి నచ్చిన ప్లేస్ లో పట్టాలు ఇప్పిస్తామని ఆశచూపి ఈ బోనంగి లే అవుట్ ఎక్స్ టెన్షన్ లో ఇప్పిస్తామని,మిగిలిన వారికి ఏడుమెట్ల మత్రిపాలెంలో గల లే అవుట్ లో ఇప్పాస్తామని దళారులు,బ్రోకర్లు అర్హులైన 147 మందిని మభ్యపెడుతున్నారని తెలిపారు.దళారులు,బ్రోకర్ల ఆగడాలు అరికట్టి లబ్దిదారులు మోసపోకుండా లాటరీ పద్ధతిలో ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని లబ్దిదారులకు తెలిసేలా బహిరంగ ప్రకటన చేసే విదంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా చిన్నారావు వినతిపత్రం ద్వారా స్పందన లో కోరారు.



# వెలుగు విఓఏ లు సమాఖ్య కార్యాలయం నందు ధర్నా



అనంతగిరి (విజయ భాను న్యూస్) : అనంతగిరి పెన్ పవర్ (అక్టోబర్ 17):మండల కేంద్రంలో ఉన్న విఓఏ లు అ తేదీ 17,18 తేదీ లలో 2 రెండు రోజులు ధర్నా కార్యక్రమం లో బాగంగా మండలం సమాఖ్య ఆఫీస్ ముందు మొదటి రోజు ధర్నా కార్య క్రమం చేపట్టారు.

వారి డిమండ్స్ ,1).3 సం'' కాలపరిమితి సర్కలర్ రద్దు చేయాలనీ 2).సాంకేతిక కారణం చేత జీతాలు రాని వి ఓ ఏ లకు వేతన బకాయిలు పూర్తిగా విడుదల చేయ్యాలి, 3).15 సంఘాలు లోపు ఉన్న వి ఓ ఏ లు ఫ్రీజింగ్ విదనాము తొలగించి వి ఓ ఏ ల వేతనాలు విడుదల చేయాలి 4).వి ఓ ఏ ల ఉపాదికి నష్టం కలిగించే వి ఓ ఏ ల మెర్జ్ విధానము రద్దు చేయ్యాలి 5).గ్రామ సంఘాల తీర్మానం లేకుండా తొలిగించిన విఓఏ లను మళ్ళీ విధులలోకి తీసుకోవాలి. అక్రమంగా తోలిగించిన అధికారులు పై చర్యలు తీసుకోవాలి 6). పైన పేరుకున్న డిమాండ్స్ మీద తేది 17,18 లలో రెండు రోజులు ఎమ్ ఎమ్ ఎస్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం లో మొదటి రోజు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ కార్యక్రంలో విఓఏ యూనియన్ లీడర్ దిలీప్, రంజిత, పి సుభకారు, ప్రియాంక, ప్రశాంతి, కొండబాబు, సింహాద్రి, అటెండ్ కావడం జరిగింది.

### జన సైనికుడు కుటుంబానికి

# 5 లక్షల అందించిన జనసేనాని



పరవాడ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం నవోటల్ లో పెందుర్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న 79 వ వార్డు దేశపాత్రునిపాలెం గ్రామం లో ఈ మధ్యకాలంలో ప్రమాదవశాత్తు జన సైనికుడు కీ శే'' శిటంరెడ్డి రాంబాబు మరణించారు. ఈ ఘటన ను 79 వ వార్డు జనసేన నాయకులు పిల్లా శివకృష్ణ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి కీ శే'' రాంబాబు కుటుంబానికి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఐదు లక్షలు జనసేన క్రియాశీలక భీమ చెక్కును రాంబాబు భార్య శిటంరెడ్డి భాగ్య మరియు వారి కుమార్తెలకు అందజేశారు... ఆ సందర్భంలో శిటంరెడ్డి భాగ్య భావోద్వేగానికి లోనయ్యి మా కుటుంబానికి అండగా ఉన్న పవన్ కళ్యాణ్ కి మా జీవితాంతం తోడుగా ఉంటామని తెలియజేశారు.

# సమస్యల పరిష్కారం కోసం వివోఏ లు నిరసన



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల వివో ఏల సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు.3 సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ ను వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వి ఓ ఎ లు జీతాలు విడుదల చేయాలని తదితర డిమాండ్ల పరిష్కా రానికై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో భాగంగా సోమ వారం దేవరాపల్లి వెలుగు కార్యాలయం ఎదుట విఓవి ఆందోళన చేశారు. విఓవి ఉపాధికే నష్టం కలిగించే విధంగా ప్రభుత్వం తీసుకు వచ్చిన 3 సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ లోని అంశాల అమలుకు వచ్చే నెలతో గడువు పూర్తి అవుతున్న నేపధ్యంలో తమ ఉపాధిపై తీవ్ర ఆందోళన చెందుతున్నానని వివోఏలు తెలిపారు.ఈ సర్క్యులర్ అమలు జరిగితే గత 15-20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మేము వీధిన పడతామని ఆవేదన చెందారు.

దీనిపై ప్రభు త్వం పునరాలోచన చేసి ఈ సర్క్యులర్ రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె. రాము, కె. అప్పారావు, లీలా, కె.సృజన, వరలక్ష్మి, రాజు తది తరులు పాల్గొన్నారు.

# 35వ వార్డు పరిధిలో గడప గడపకు పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో 209 సచివా లయంలో హౌస్ హెూల్డ్ సంబంధించి ప్రసాద్ గార్డెన్స్ గాజుల వీధి దుర్గ మాంబ ఏరియాల్లో గడపగడప పాద యాత్ర నిర్వహించి లబ్ధిదారు లందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పథకాలు అందుతున్న తరుణంలో ప్రతి ఒక్కరికి కూడా లబ్ధి చేకూరిన లక్ష రూపాయలు నుంచి 7 లక్షల రూపాయలు వరకు గరిష్టంగా లబ్ధి పొందిన లబ్ధిదారులందరికీ కూడా రాబోయే రోజుల్లో ఇంకా సంక్షేమ పథకాలు సంక్షేమ ఫలాలు అందించడంలో ఎప్పుడు ముందుంటారని మన పేదల పక్షపాతి ఎమ్మెల్యే శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ చెప్పారు ఎక్కడికి వెళ్ళినా ప్రతి ఇంటిదగ్గర మంగళ హారతులతో నీరాజనాలు పడుతూ ప్రజలందరూ కూడా చాలా ఆత్రుతతో రాబోయే ఎలక్షన్లలో జగన్ గారిని సీఎం చేయాలని వాసుపల్లి గణేష్ కుమార్ గారిని ఎమ్మెల్యే చేయాలని చాలా ఎదురు చూస్తున్నామని చెప్పడం జరిగింది ఈ గడపగడప పాదయాత్ర కార్యక్రమంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను 24 గంటలలో పరిష్కరిస్తామని హామీ ఇస్తూ విల్లూరి భాస్కరరావు స్థానిక పేదల ప్రజాప్రతినిధి 35వ వార్డు వైసిపి కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో...

జెడ్సీ చక్రవర్తి శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ నాయన మల్లి బాబు ధర్మకర్తలు భక్తి మంగరాజు కంటిపిల్లి వరలక్ష్మి కే.రూపావతి యల రమణమ్మ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరీ శంకర్ జహీగీ్ర గాద వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి నాగ వంశీయుల కులదైవం శ్రీ మరిడిమాంబ పండుగ ఆలయ ధర్మ కర్త గాడు అప్పల నాయుడు ఆధ్వర్యంలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ ఘణంగా నిర్వహించారు. ఈ రోజు అనగా సోమవారం శ్రీ నీలమ్మ అమ్మవారికి కలశాలతో ఊరేగింపుగా పసుపు కుంకుమల అందజేసారు. అలాగే సాయంత్రం తొలేళ్ల మహెూత్సవం నిర్వ హించారు, మంగళవారం అనుపు ఉత్సవంతో కార్యక్రమం పూర్తవు తుందని ఆయన తెలియజేశారు. ఈ పండుగ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి దర్శనం చేసు కొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు నాగవంశ కుల పెద్దలు పాల్గొన్నారు.

# డిగ్రీ అడ్మిషన్ ఫీజులు తగ్గించాలి

## ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం డిమాండ్



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) డిగ్రీ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ ఫీజులు తగ్గించాలనిఅరకు వెల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా నూతన అడ్మిషన్ పొందే విద్యార్థులు ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అడ్మిషన్ ఫీజులు తగ్గించాలని సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించరు. గిరిజన ప్రాంతంలో అనేకమంది నిరుపేద విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ పొందాలంటేనే భయపడుతున్నారు 5000 నుండి 9000 వరకు ఫీజు విపరీతంగా పెంచడం వలన ఫీజులు చెల్లించలేక మానసిక ఒత్తిడికి విద్యార్థులుగురి అవుతున్నారు . గిరిజన ప్రాంతంలో అరకు, పాడేరు, చింతపల్లి పరిధిలో అనేక మంది పేద విద్యార్థులు చదువుకోవడానికి ఎదురవుతున్న ఫీజు సమస్య ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తునమన్నారు. పేద విద్యార్థులు చదువుకి దూరం అవడానికి కారణం ప్రభుత్వ విధానాల వల్లనే ఉన్నత చదువులు చదవలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విధానాల వలన విద్యా వ్యాపారంగా మరి పేదలకు విద్య అందని ద్రాక్షగా మారింది. గిరిజన విద్యార్థులకు అడ్మిషన్ ఫీజు లేకుండా డిగ్రీలో ప్రవేశం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరుగు తుంది. గతంలో ఉన్న ఫీజు కంటే ఈ ఏడాది విపరీతంగా పెంచి విద్యార్థుల పైన భారం మోపడం అనేది సరైనది కాదు పెంచిన ఫీజు తగ్గించి పేద విద్యార్థులు చదువుకోవడానికి ఫీజులు భారం తగ్గించి ఉన్నత విద్య అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరుగుతుందనారు . ఈ కార్యక్రమంలో ప్రథమ సంవత్సరం ప్రవేశం పొందే విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ గంగ, అఖిల , ధనలక్ష్మి, కుమ్మిడి రమేష్, గిరిజన సంఘం నాయకులు జి గాసి, పాంగి రామన్న కె.రామారావు మూర్తి పాల్గొనడం జరిగింది.

# భీమిలీ జోన్ లో ఉన్న నీటి సమస్యను పరిష్కరించాలి

### 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ నూకరాజు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీ వి ఎం సీ భీమిలి జోన్ లో ఉన్న 1,2,3 వార్డుల లో తీవ్రమైన నీటి ఎద్దడి కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, సమస్యను పరిష్క రించడంలో భీమిలి జోన్ అధికారులు విఫల మయ్యారని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు.భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండతో కలసి గంటా నూకరాజు మాట్లాడుతూ. జీవిఎంసీ పరిధిలో ఉన్న జోన్లలో ప్రజలు నీటి సమస్యతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ప్రజలయొక్క కనీస అవసరాలు తీర్చని అధికార యంత్రాంగం దేనికని..? గంటా నూకరాజు ప్రశ్నించారు. 2008వ సంవత్సరంలో భీమిలి మున్సిపాలిటీగా ఉండేటప్పుడు ప్రజల దాహర్తిని తీర్చాలనే ఏకైక లక్ష్యంతో పైప్ లైన్ ప్రాజెక్ట్ కి శ్రీకారం చుట్టారని అన్నారు. అవి పూర్తిగా శిథిలావస్థకు చేరడం, తరచూ మరమ్మత్తులు కావడంతో మంచినీటిని సరఫరా చేయడంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని అన్నారు.

గోస్తనీ పరివాహక ప్రాంతమైన ప్రదేశంలో చెక్ డ్యామ్ లు నిర్మించి వాటర్ స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా, ఎన్నిసార్లు కార్పొరేటర్ తో కలసి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లినా, అధికారులలో కనీస స్పందన లేదని అన్నారు. అదేవిదంగా గత ప్రభుత్వము అధి కారంలో ఉండగా ఇంకుడుగుంతలకు ప్రాదాణ్యం ఇచ్చారని అన్నారు.

ముఖ్యమైన కూడలిలో ఇంకుడు గుంతలు కట్టడం వలన వర్షం నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరుగు తాయని, దానికారణంగా నీటి సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందని అన్నారు.

## తనకు పింఛన్ ఇప్పించాలని ఎంపిడిఓకు వృద్ధురాలు వినతి



ఎంపిడిఓకు విజ్ఞప్తి చేస్తున్న టీడీపీ నాయకులు

మాకవరపాలెం(విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామానికి చెందిన అల్లు కొండమ్మకు తనకు పింఛన్ ఇప్పించాలని తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఒ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ అల్లు కొండమ్మ భర్త అల్లు రామ్మూర్తి 2021 ఏప్రిల్ 24న మృతి చెందారన్నారు. ఇప్పటికి 18 నెలలు అవుతుందన్నారు. అల్లు రామ్మూర్తికి వృద్ధాప్య పింఛన్ వచ్చేవని, ఆయన చనిపోయిన తర్వాత కొండమ్మ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకొని ఏడాది కావస్తున్నా నేటి వరకు పింఛన్ మంజూరు చేయలేదన్నారు. సచివాలయంలో గానీ, వాలంటీర్‌ను గానీ ఎన్నిసార్లు అడిగిన సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. ఎటువంటి జీవనాధారం లేని కొండమ్మకు పింఛన్ మంజూరు చేయాలని కోరారు.

### భీమిలి బీచ్ పరి శుభ్రంగా ఉంచడానికి

## దివిస్ ఆధ్వర్యంలో అనేక ప్రణాళికలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఏపీపీ ద్వారా భీమిలి బీచ్ దివిస్ లేబరేటరీ దత్తత తీసుకున్న ప్లాస్టిక్ రహిత బీచ్ గా తీర్చి దిద్దుతోంది ఈ కార్యక్రమంలో భీమిలి బీచ్ లోని జలకన్య పైలాన్ నుండి నోవాటల్ హెూటల్ వరకు సుమారు 600 మీటర్ల పొడవున పర్యా టకులు నుండి వచ్చే ప్లాస్టిక్ మరియు చెత్తను స్వీకరించడానికి ఒక సాగర తీర మిత్రుని ఏర్పాటు చేయగా శనివారం నుండి సేకరించిన చెత్తను దివిస్ అధికారులు సమక్షంలో రీసైక్లింగ్ ప్లాంటుకు పంపారు. భీమిలి బీచ్ పరి శుభ్రంగా ఉంచడానికి అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని జిల్లా యంత్రాంగ సహకారంతో సాగర్ తీరా స్వచ్ఛత కార్యక్రమాన్ని అమలపరచి భీమిలి బీచ్ ను పరిశుభ్రంగా ఉంచేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని దివిస్ డైరెక్టర్ మధుసూదన రావు దివి తెలియజేశారు.

## నాటుసారా జోలికి వెళ్లి ఇబ్బందులు పడవద్దు కొయ్యూరు ఎస్సై రాజారావు

కొయ్యూరు (విజయభాను న్యూస్) : : నాటుసారా జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని కొయ్యూరు ఎస్సై రాజారావు అన్నారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొయ్యూరు సిఐ ఆధ్వర్యంలో కొయ్యూరు ఎస్సై రాజారావు, సిబ్బంది నాటుసారా తయారీ, అమ్మకాలు చేపడుతున్న, అదే విధంగా పాత సారా కేసుల్లో ఉన్న వారికి, మండలంలో నాటుసారా తయారీ, అమ్మకాలు చేపడుతున్నట్లు అభియోగాలు ఉన్న వారందరిని సోమవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

# 61వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం



ములగాడ (విజయభాను న్యూస్): పశ్చిమ నియోజకవర్గం 61వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం 37 వ రోజు కార్యక్రమంలో భాగంగా సోమవారం పల్లి వీధి సచివాలయం(1086345) పరిధిలో విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమ న్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సంద ర్శించారు. 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా జగన్మోహన్ రావు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 400 గడపలను సందర్శించడం జరిగింది. ముందుగా డ్వాక్రా మహిళలతో సమావేశమై జగనన్న ప్రభుత్వం మహిళలకు ఆసరా, చేయూత, జగనన్న తోడు, సున్నా వడ్డీ, అమ్మ ఒడి , ఇండ్లు పట్టాలు మొదలగు నవరత్న పథకాలు ద్వారా మహిళలకు ఆర్థిక అభివృద్ధికి ఏ విధంగా ప్రోత్సహించారో వివరించి భవిష్యత్తులో జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 61 వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, స్టాండింగ్ కమిటీ సభ్యులు పి.వి సురేష్, పార్టీ నాయకులు పిలక రామ్మోహన్ రెడ్డి, సత్య నారాయణ,నమ్మి శ్రీను,కొల్లి భూశా అప్పల రెడ్డి ,పెద్ద ఎత్తున వార్డు నాయకులు కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# గీతంలో మెగా రక్తదాన శిబిరం




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కొనసాగే మెగా రక్తదాన శిభిరాన్ని గీతం ఆసుపత్రి రక్త నిధి కేంద్రంలో సోమవారం గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని, దేశంలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారిని రక్షించడానికి ఏటా 5 కోట్ల యూనిట్ల రక్తం అవసర పడుతుందని పేర్కొన్నారు. యువత స్వచ్ఛంధ రక్త దానం ద్వారా సమాజంలో ఎందరో ప్రాణాలను కాపాడవచ్చునని పేర్కొన్నారు. గీతం బ్లడ్ బ్యాంక్ అధికారి డాక్టర్ అంజనచౌదరి మాట్లాడుతూ దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసర పడుతోందని తెలిపారు. రక్త దానం ద్వారా మాత్రమే డిమాండ్‌కు తగిన విధంగా అత్యవసర పరిస్థితులలో ఉన్నవారిని రక్షించగలవన్నారు. రక్త దానం చేసిన వారి శరీరంలో తిరిగి కొత్త రక్త కణాలు తయారవుతాయని తెలిపారు. ఒక వ్యక్తి రక్త దానం చేయడం ద్వారా ముగ్గురి ప్రాణాలు రక్షించవచ్చునన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గీతం ప్రో -వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చిన విద్యార్థులను, ప్రొగ్రామ్ ఆఫీసర్‌లను అభినందించారు. దాదాపు 500 మందికి పైగా వలంటీర్లు రక్తదానానికి ముందకువచ్చినట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ తెలిపారు. మంగళవారం కూడా రక్త దాన శిభిరం కొనసాగుతుందని రక్తసేకరణలో ఎన్.టి.ఆర్.బ్లడ్ బ్యాంక్‌తోసహ లయన్స్‌క్లబ్, కె.జి.హెచ్ రక్తనిధికేంద్రాలు పాల్గొంటాయని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు, వలంటీర్లు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# యువతలో నైపుణ్యాభివృద్ధి దిశగా ఏయూతో కలసి పనిచేయండి

**- ఏయూను సందర్శించిన స్కిల్ డెవలప్‌మెంట్-ఎంటర్‌ప్యూనర్‌షిప్ రీజినల్ డైరెక్టర్**



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేసే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కలసి పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్-ఎంటర్‌ప్యూనర్‌షిప్ రిజీనల్ డైరెక్టరేట్ శాఖ ప్రాంతీయ సంచాలకులు బి.ఎన్ శ్రీధర్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూలో స్కిల్ ట్రైనింగ్ హబ్ ఏర్పాటు చేసే దిశగా కృషిచేయాలని ఆహ్వానించారు. స్వల్పకాలిక శిక్షణ తరగతులు నిర్వహణకు ఏయూ హెచ్‌ఆర్‌డిసి కేంద్రం సిద్దంగా ఉందన్నారు. ఏయూలో వివిధ ల్యాబ్‌లను ఆధునీకరించి వినియోగించే దిశగా ఆలోచన చేయాలన్నారు. ఆసక్తి వ్యక్తీకరణ చేస్తూ లేఖ అందిస్తే అవసరమైన మౌళిక వసతుల కల్పను తాము సిద్దంగా ఉన్నామన్నారు. రీజినల్ డైరెక్టర్ బి.ఎన్ శ్రీధర్ మాల్లాడుతూ నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, ప్రత్యేకంగా మహిళలకు నైపుణ్య శిక్షణ కేంద్రాలను తాము నిర్వహిస్తున్న విధానం వివరించారు. యువతకు నైపుణ్యాలను పొంపొందించడం, ట్రైనింగ్ ద ట్రైనర్స్, పరిశ్రమల్లో పనిచేస్తున్నవారికి నైపుణ్యాలను మరింత పెంపొందించడం, ఫ్యాకల్టీకి నైపుణ్య శిక్షణ కల్పన తదితర అంశాలపై చర్చించారు.

కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహహన్, మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ కె.శ్రీకాంత్ బాబు, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, డీన్‌లు ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఆచార్య కె.రమా సుధ, ఆచార్య పి.మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ, పారిశుధ్య పనులపై జివిఎంసి కమిషనర్ టెలీకాన్ఫరెన్స్

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : రెవెన్యు వసూలు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన టెలీకాన్ఫెరెన్స్ లో జివిఎంసి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసి పరిధిలో అన్ని జోన్లలో ఆస్తి పన్నులు వసూలు మందకొడిగా అవుతున్నాయని, ప్రతి రెవెన్యు ఆఫీసర్, రెవెన్యు ఇన్స్పెక్టర్ కి టార్గెట్ ఇచ్చి వసూలు వేగవంతం చేయాలని, కార్యదర్శులు, వాలంటీర్ల ద్వారా ప్రజలలో యూజర్ చార్జీలపై అవగాహన కల్పించి వసూలు చేయాలని జోనల్ కమిషనర్లకు ఆదేశించారు. ప్రతి అధికారి ఫీల్డ్ విజిట్ ఉదయం తప్పనిసరిగా చేయాలని, సర్వీసు రిక్వస్టులు పెండింగులో ఉండరాదని, ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంనకు మించి ఎవ్వరి లాగిన్ లోనూ సర్వీసు రిక్వస్టులు పెండింగులో ఎక్కువ కాలం ఉండరాదని, ఉన్నచో వాటిని గుర్తించి వారికి చర్జిమేమో ఇవ్వాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ చాలా చోట్ల సరిగా లేదని, ప్రతి రోజు చెత్త పడే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతంలో వ్యర్థాలు పడకుండా చూడాలని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగు యార్డుకు తరలించాలని, పారిశుధ్య పనులను ఉపయోగిస్తున్న వాహనాలన్ని మెకానికల్ అధికారులు అవి నిర్ణీత సమయానికి వార్డులలో తిరిగే విధంగా పర్యవేక్షించాలని, డస్ట్ బిన్ల నుండి రోడ్డు పై చెత్తా ఉండకుండా చూడాలని, లేదా బిన్నుల మరమత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# బలమైన పోరాటాలకు సిద్ధంగా ఉందాం

- న్యాయపరమైన అంశాల్లో జనసేన పార్టీ శ్రేణులను చైతన్య పరుస్తా
- ప్రజా సమస్యలపై బలంగా గొంతు వినిపిద్దాం
- ప్రాథమిక హక్కులకు పోలీసులు గౌరవం ఇవ్వడం లేదు
- అరెస్టు అయిన జనసేన పార్టీ నాయకులకు లీగల్ టీం అండగా ఉంటుంది

**విడుదలైన జనసేన పార్టీ నాయకులను, శ్రేణులను కలిసిన పవన్ కళ్యాణ్**




విశాఖపట్నం (విజయభాను న్యూస్): 'వ్యవస్థల్లో జరుగుతున్న తప్పులపై బలమైన పోరాటం చేద్దామని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ ప్రభుత్వం చేసే ప్రతి తప్పును కేసులకు వెరవకుండా ఎండగడదాం. ఏం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగానే ఉందాం. పార్టీపక్షాన లీగల్ టీమ్ భరోసాగా నిలుస్తుంది' అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా శనివారం రాత్రి పవన్ కళ్యాణ్ గారి ర్యాలీ అనంతరం పోలీసులు అరెస్టు చేసిన జనసేన పార్టీ నాయకులు, శ్రేణుల్లో కొందరికి బెయిల్ లభించడంతో సోమవారం వారిని పవన్ కళ్యాణ్ కలిసి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అరెస్ట్ సమయంలో, అలాగే పోలీస్ స్టేషన్లో పోలీసులు వ్యవహరించిన తీరును పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ "ఈ ప్రభుత్వంతో బలమైన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలి. ముఖ్యంగా సమష్టిగా ఉండి ముందుకు వెళ్దాం. కచ్చితంగా జనసేన పార్టీ శ్రేణులు న్యాయపరమైన అంశాల పట్ల చైతన్యవంతులుగా మారాలి. న్యాయపరమైన అంశాలను అక్రమ అరెస్టులు సందర్భంగా కచ్చితంగా లేవనెత్తాలి. పోలీసులను గట్టిగా ప్రశ్నించాలి. జనసేన పార్టీ శ్రేణులు కేసులకు భయపడాల్సిన అవసరం లేదు. ప్రజా సమస్యల కోసం బలంగా పోరాడుదాం. మరింత రాటుదేలుదాం. ప్రతి వ్యక్తికి రాజ్యాంగం ప్రాథమిక హక్కులు కల్పించింది. పోలీసులు అరెస్టు చేసినప్పుడు కచ్చితంగా వాటిని పాటించాలి. ఇష్టానుసారం పోలీసులు చేయి చేసుకునే హక్కు లేదు. దీనిని పోలీసులు పూర్తిగా అతిక్రమించారు. జనసేన పార్టీ నాయకులు మీద ఇష్టానుసారం చేయి చేసుకున్నారు. దీనిపై కచ్చితంగా జనసేన లీగల్ టీం న్యాయపరంగా పోరాడుతుంది. నాయకులకు అండగా ఉంటాం. పది, పదిహేను సంవత్సరాలు పాటు బలమైన పోరాటాలు చేసే శక్తి ఉన్న నాయకులు జనసేనకు ఉన్నారు. యుద్ధంలో సైనికుడు మాదిరిగా బలంగా యుద్ధం చేద్దాం. ప్రజా సమస్యలపై గొంతు ఎత్తాల్సిన అవసరం.. గళం వినిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేరళ తరహాలో పోలీసులు కచ్చితంగా పౌరుడి ప్రాథమిక హక్కులను కాపాడాలి. కాపాడాల్సిన వారే కాలరాస్తే ఎలా..? కచ్చితంగా దీనిని న్యాయపరంగా ఎదుర్కొంటాం. ఎవరైతే జనసేన నాయకులుపై చేయి వేశారో వారందరి పేర్లు నాయకులు నమోదు చేయండి. దీని మీద పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేయండి" అన్నారు.

**కస్టడీలో ఇబ్బందిపెట్టారు....**

పార్టీ నాయకులు ఈ సందర్భంగా నాయకులు తమకు పోలీస్ స్టేషన్లో ఎదురైన సంఘటనలు పవన్ కళ్యాణ్ కు వివరించారు. పోలీసులు అరెస్టు చేసిన భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ సందీప్ పంచకర్ల పట్ల అమానుషంగా ప్రవర్తించారని, కేంద్ర కారాగారంలో గెడ్డం, మీసాలు తీసేయాలని బలవంతం చేశారని చెప్పారు. అలాగే నెలరోజుల క్రితం పార్టీలో జాయిన్ అయిన వీర మహిళ రూపను అర్థరాత్రి ఇంటికి వెళ్లి మరీ అరెస్టు చేశారని, ఆరోగ్యం సరిగా లేకున్నా, చంటి పిల్లలతో ఉన్నానని చెప్పినా పోలీసులు వినిపించుకోలేదని నాయకులు పవన్ కళ్యాణ్ కి చెప్పారు. ఆమెను ఇప్పటికీ విడుదల చేయలేదని జైలులో ఉంచారని చెప్పారు. అలాగే పోలీస్ కస్టడీలో తమపై చేయి చేసుకున్నారని పార్టీ నాయకులు వాపోయారు. కావాలని ఇబ్బంది పెట్టారని చెప్పారు. వీటిని విన్న పవన్ కళ్యాణ్ కచ్చితంగా పార్టీ అండగా ఉంటుందని లీగల్ టీం ఈ విషయాలు చూసుకుంటుందని, భవిష్యత్ లో కేసులకు ఏ మాత్రం భయపడకుండా మరింత ముందుకు వెళ్దామని వారికీ భరోసా ఇచ్చారు. తాను కూడా దానికే సిద్ధంగా ఉన్నానని నాయకులు, శ్రేణులకు చెప్పారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతోందని పాడేరు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం కొయ్యూరు మండలం మూలపేట పంచాయితీ కొండసంత, రామాపురం గ్రామాల్లో గౌరవ శాసనసభ్యులుశ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గారులి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 115 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే అవకాశం ఏర్పడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం, దీర్ఘకాలిక, ఆర్థిక వ్యవహారాలతో కూడినటువంటి వాటిని పరిష్కారానికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం పరిష్కారానికి కృషి చేయడం వంటివి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం చెప్పినవి. చెప్పనవి కూడా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అవి ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయన్న విషయాల్ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకోగలుగుతున్నామని ఆమె స్పష్టం చేశారు.

గడపగడపకు వెళ్లిన ప్రతిచోటా అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. ప్రజల నుంచి మరోసారి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపు ఎక్కువగా వినిపిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి గిరిజన పక్షపాతి అని, స్వతంత్రం వచ్చి 75 ఏళ్లయిన ఈ నాటికీ గిరిజనులకు మేలు చేసిన నాయకులు కేవలం మహానేత వైయస్.రాజశేఖర్ రెడ్డి గారు, ఆయన తర్వాత తన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, జడ్పిటిసి వారా నూకరాజు, స్థానిక సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, కొయ్యూరు, ఎంపిటిసి బిడిజన అప్పారావు, సర్పంచ్ పోట్టిక భవాని, మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబులు, పిఎసిఎస్ చైర్మన్ గజ్జయ్యదొర, వైసిసి సీనియర్ నాయకులు గాడి సత్తిబాబు, కొప్పు రాజులమ్మ, నుకాలమ్మ, ముసిలినాయుడు, సుధాకర్, సూరిబాబు , పోతురాజు శేఖర్, చిన్నబ్బాయి, తిరుపతి రామ్మూర్తి, సురేష్ పట్నాయక్, సతీష్ కొండలరావు, వైస్ సర్పంచ్ చంటి సాయికిరణ్, సచివాలయం సిబ్బంది, మండలాదికారులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com